
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో శాసన సభ, శాసన మండలికి చీఫ్ విప్, విప్‌లుగా నియమితులైన సభ్యులు

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

గురువారం 14 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 145 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## డీఎస్సీ నియామకాలకు..

# ప్రభుత్వం సిద్ధం

❖ విద్యాశాఖ మంత్రి లోకేశ్ ❖ మహిళా సంరక్షణ కార్యదర్శులను పోలీస్ శాఖలో విలీనం తుగ్లక్ చర్య: మంత్రి అనిత

❖ ప్రశ్నలు, సమాధానాలు క్లుప్తంగా ఉండాలి: స్పీకర్ అయ్యన్న ❖ అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో మంత్రులపై ప్రశ్నలు సంధించిన ఎమ్మెల్యేలు

**అమరావతి-సూర్య వాస్తవం**

అసెంబ్లీలో అధికార పక్షమే ప్రతిపక్షమయింది. బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో పలు ప్రజా సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలపై సభ్యులు వేసిన ప్రశ్నలకు మంత్రులు స్పందించారు. మహిళా పోలీసుల సమస్యపై ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, గౌరు చరిత, మాధవీ రెడ్డి, కూన రవి కుమార్ తదితరులు మాట్లాడుతూ... "రాష్ట్రంలో 15,000 మంది మహిళా సంరక్షణ కార్యదర్శులను వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా పోలీసు శాఖలోకి మార్చింది. వారితో బలవంతంగా యూనిఫామ్ వేయించి క్షోభకు గురి చేసింది. పోలీసు నియామకాలు, శిక్షణ, విధి నిర్వహణలో జాబ్ చార్ట్ ఏంటో హోం మంత్రి వివరించాలి. పోలీసు శాఖలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించిన వారికి ప్రభుత్వం ఏ విధంగా న్యాయం చేస్తుందో చెప్పాలి' అని అడిగారు. దీనిపై హోం మంత్రి అనిత స్పందిస్తూ... 'శాంతి భద్రతల్ని పరిరక్షించే పోలీసుల ఎంపికలో దేహధారుఢ్య పరీక్షలు ఉంటాయి. ఎంపికైన వారికి కఠిన శిక్షణ ఉంటుంది. కనీస ఫిట్నెసలేని వారిని తీసుకొచ్చి పోలీసు శాఖలో విలీనం చేసిన జగన్ ఈ తరం తుగ్లక్. మహిళా శిశు సంక్షేమ శాఖలో మహిళా సంరక్షణ కార్యదర్శులుగా నియమితులైన వారిని పోలీసు శాఖలో విలీనం చేయడం సరికాదు' అని అన్నారు.

### చింతలపూడి రెండేళ్లలో పూర్తి చేస్తాం: నిమ్మల

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, 'కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 10 నియోజకవర్గాల్లో సాగు, తాగు నీటి

- మిగతా 2లో..



ముస్లిం ధార్మిక వేత్తలకు

# చంద్రబాబు పెద్దపీట

- కొనియాడిన కర్ణాటక ఇస్లామియా విద్యా సంస్థ ఆచార్యులు
- అన్నీ మత వర్గాల సంక్షేమమే అందరి ధ్యేయం కావాలి
- 'మౌలానా ముస్తాఖ్'కు ప్రత్యేక ఆసీస్సులు అందజేత



**అమరావతి-సూర్యవాస్తవం, ఏపీ ప్రత్యేక ప్రతినిధి**

ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం సమాజం పట్లనే కాకుండా ముస్లిం విద్యావేత్తలు, ధార్మిక పండితులపట్ల విశేష ఆదరాభిమానాలు వ్యక్త పరుస్తున్నారని, కర్నాటక రాష్ట్ర అమీరె షరియత్ బాధ్యులు, బెంగుళూరు ప్రఖ్యాత ధార్మిక విద్యా సంస్థ 'దారుల్ ఉలూమ్ సబీలుల్ రషాద్ ' ప్రధాన ఆచార్యులు మౌలానా ముఫ్తీ సబీర్ అహ్మద్ ఖాన్ సాహెబ్ ప్రత్యేకంగా కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు, బెంగుళూరు ధార్మిక కళాశాల పూర్వ విద్యార్థి అయిన మౌలానా ముస్తాఖ్ అహ్మద్, ఏపీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా బుధవారం బెంగళూరులో తన గురువర్యులను ప్రత్యేకంగా కల్సి ఆసీస్సులు పొందారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనార్టీ సంక్షేమం,అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను

- మిగతా 2లో..

## 'వక్ఫ్' ఉద్యమానికి

# ఏపీ కాంగ్రెస్ బాసట

❖ ముస్లీం సంఘాల నేతలకు పీసీసీ సారథి షర్మిల హామీ
❖ కార్యచరణకు మద్దతు కోరిన ముస్లిం ఐక్య వేదిక బృందం
❖ కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట
❖ బడుగు,బలహీన వర్గాల రక్షణకు అభయ హస్తం

**అమరావతి- సూర్యవాస్తవం ప్రత్యేక ప్రతినిధి**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'వక్ఫ్' సవరణల పేరుతో దేశ వ్యాప్తంగా మైనార్టీ జనసముదాయంలో అభద్రతను,భయాందోళనలు సృష్టించడం ద్వారా స్వార్ధ రాజకీయ లబ్ధికి పాకులాడుతుందని పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల అభిప్రాయపడ్డారు. మైనార్టీ లకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని,వారి న్యాయమైన హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తుందన్నారు. మైనార్టీ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించే ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర స్థాయి ప్రతినిధి బృందం బుధవారం ప్రత్యేకంగా కల్సి 'వక్ఫ్' అంశమై మద్దతు కోరుతూ విజ్ఞాపన అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సంఘాలు, జమాతులు వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా చేపడుతున్న ఉద్యమాలకు ఏపీ కాంగ్రెస్ తన వంతుగా సంపూర్ణ సహకారం అందించాలని అభ్యర్థించగా.. అందుకు ఆమె సానుకూలాగా స్పందించారు. ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ సలావుద్దీన్ ప్రతినిధి బృందానికి ఆధ్వర్యం వహించగా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అబ్జర్వర్ సయ్యద్ బాజీ షహీద్

- మిగతా 2లో..



# మరింత సులభంగా శ్రీవాణి దర్శన టికెట్లు

### - టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి



**తిరుమల-సూర్య వాస్తవం**

తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇచ్చే శ్రీవాణి దర్శన టికెట్ల కేటాయింపు ప్రక్రియను మరింత సులభతరం చేసినట్టు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. గోకులం సమావేశ మందిరం వెనుక వైపు శ్రీవాణి దర్శన టికెట్ల నూతన కౌంటర్‌ను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయంగా భక్తుల వద్ద వివరాలు తీసుకుని మొదటి టికెట్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉన్న శ్రీవాణి కౌంటర్ క్యూలైన్‌లో వర్షం పడినప్పుడు భక్తులు ఇబ్బంది పడటాన్ని గుర్తించి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. శ్రీవాణి భక్తులు ఇకపై ఎలాంటి అసౌకర్యం లేకుండా టికెట్లు పొందవచ్చున్నారు. రోజుకు 900 టికెట్లు ఆఫ్‌లైన్ ద్వారా కేటాయిస్తున్నట్టు తెలిపారు. గతంలో టికెట్ కేటాయింపునకు 3 నుంచి 4 నిమిషాలు పట్టేదని, ప్రస్తుతం ఒక నిమిషంలో భక్తులకు టికెట్ కేటాయించేలా అప్లికేషన్‌లో మార్పులు చేసినట్టు వివరించారు. ఐదు కౌంటర్ల ద్వారా భక్తులు సులభతరంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

## మా ప్రభుత్వంలో

# ప్రతిభతో ఆర్థిక వ్యవహారాలు

### అప్పులపై చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేసింది: జగన్



**అమరావతి-సూర్య వాస్తవం**

తమ ప్రభుత్వంలో ప్రతిభతో ఆర్థిక వ్యవహారాలను నిర్వహించామని, తమను పిలిచి అవార్డు ఇవ్వాలని మాజీ సీఎం జగన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అప్పురత్న బిరుదు ఇవ్వాలన్నారు. తమ ప్రభు త్వానికి కేంద్రం సహకారం అందించకూడదని, ఆర్థిక సంస్థలేవీ అప్పులు ఇవ్వడానికి వీల్లేకుండా చేయడానికి అప్పట్లో చంద్రబాబు అండ్ కో ఆర్గనైజ్డ్ క్రైమ్ చేసిందని ఆరోపించారు. 2022 ఏప్రిల్ 5వ తేదీన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని ప్రచారం ప్రారంభించి, ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలకు నెల రోజుల ముందు ఏకంగా రూ.14 లక్షల కోట్లకు తీసుకువెళ్లారన్నారు. తమ ప్రభుత్వానికి అప్పు పుట్టకూడదని, కేంద్రం నిధులు ఇవ్వకూడదన్న రాజకీయ కుట్రతోనే ఇదంతా చేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది జూలైలో ఆర్థిక శాఖ సమీక్షలోనూ రూ.14 లక్షల కోట్ల అప్పు ఉందంటూ చెప్పారని అన్నారు. జూలై 22న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో అప్పులు పది లక్షల కోట్ల రూపాయలు చేశారంటూ గవర్నర్‌తో చంద్రబాబు అబద్ధాలు చెప్పించారని విమర్శించారు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



# 'వక్ఫ్' ఉద్యమానికి ఏపీ కాంగ్రెస్ బాసట

(మొదటిపేజీ తరువాయి)

షర్మిలతో భేటీనీ సమన్వయ పర్చారు.

**షర్మిల దృష్టికి చట్టసవరణ అంశాలు**

ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది,ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతీన్.. వక్ఫ్ సవరణ చట్టంలోని లోపాలను, అభ్యంతరకర అంశాలను పీసీసీ సారథి షర్మిలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం సవరణల ద్వారా వక్ఫ్ సంస్థల ఉనికిని పూర్తి స్థాయిలో తుడిచి పెట్టే ప్రయత్నం ఏవిధంగా చేస్తుందో ఏకరువుపెట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 44 వక్ఫ్ సవరణలు ముస్లింల సంక్షేమానికి, వక్ఫ్ వ్యవస్థకు పూర్తి స్థాయిలో నష్ట దాయకమని వివరించారు. జాతీయ కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమి పక్షాలన్నీ పార్లమెంటు లోపల,బయటా వక్ఫ్ సవరణలను పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నాయని,అదే బాటలో రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్రంలో ముస్లిం సంఘాలు,జమాతులు నిర్వహిస్తున్న ఉద్యమాలకు,ఆందోళనా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని., ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలావుద్దీన్ షర్మిలకు విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ ఉద్యమాన్ని రాష్ట్రంలో మరింత బలోపేతం చేసేందుకు ఐక్యవేదిక దశల వారిగా.. మైనార్టీ ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టనున్న భారీ సభలకు, కాంగ్రెస్ పార్టీ తరపున సహకారం అందించాలని చేసిన విజ్ఞప్తికి షర్మిల సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి,హక్కుల పరిరక్షణకు సహజంగానే కృషి చేస్తుందన్నారు.

**అన్ని రాజకీయ పార్టీలను ఐక్య పర్చాలి:-**

కాంగ్రెస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల మద్దతును కూడా ఉద్యమ బలోపేతానికి కూడ గట్టుకోవాలని ఈ సందర్భంగా షర్మిల ముస్లిం సంఘాల నేతలకు సూచించారు. వక్ఫ్ సవరణల చట్టాన్ని పరిశీలిస్తే .. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు.. వక్ఫ్ సహజత్వాన్ని రూపుమాపే కుతంత్రంతో.. ఏకపక్షంగా వ్యవహరిస్తుందనే యోచన కల్గుతుందని అభిప్రాయపడ్డారు. ఐక్య వేదిక ప్రతినిధి బృందంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్,బాపట్ల జిల్లా అధ్యక్షులు మౌలాబేగ్,ఏలూరు జిల్లా అధ్యక్షులు మసీఉల్లా బేగ్, మహిళా విభాగం నేత అబ్దుల్ రెహానాతో పాటు ముఖ్య ప్రతినిధులు ఉన్నారు. అనంతరం ప్రతినిధి బృందం పీసిసి ప్రధాన కార్యదర్శి ఖుర్షిదా బేగంను మర్యాదు పూర్వకంగా కలుసుకుంది. రానున్న రోజుల్లో ఐక్య వేదిక 'వక్ఫ్' పరిరక్షణ అంశమై రాష్ట్రంలో ఐక్య పోరాటాలు చేపడుతుందని, ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో తన వంతు పాత్ర పోషిస్తూనే.. అన్నీ రాజకీయ పర్టీల సహకారంతో ముస్లిం సంఘాలు,జమాతులను ఏకతాటిపై తెచ్చే ప్రయత్నం శక్తి వంచన లేకుండా చేస్తుందని ప్రతినిధి వర్గం తదుపరి జరిగిన మీడియా సమావేశంలో పేర్కొంది.

# ముస్లిం ధార్మిక వేత్తలకు చంద్రబాబు పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

గురించి ఆయనకు వివరించారు. రాష్ట్రంలో వివిధ మత వర్గాల పట్ల సామరస్యం పెంపొందదానికి, రాష్ట్రంలో శాంతి యుత వాతావరణం పాదుకు పోవడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనాదిగా చేస్తున్న కృషి ఎనలేనదని పేర్కొన్నారు. మతసామరస్యం లౌకిక వాద పరిపుష్టికి ఆంధ్ర రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం కాగలగాలని ఈ సందర్భంగా అమీరె షరియత్ బాధ్యులు, మౌలానా ముఫ్తీ సబీర్ అహ్మద్ ఆకాంక్షించారు. తమ ధార్మిక సంస్థ విద్యార్థి ముస్తాఖ్ అహ్మద్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక అవడం, ధార్మిక వేత్తలకే కాక తమ విద్యా సంస్థకు కూడా గర్వకారణమని పేర్కొన్నారు. ముస్లిం సమాజంతో పాటు ఇతరరత్రా సోదర సమాజాల అభ్యున్నతి చిత్తశుద్ధితో కృషి జరపాలని ఆయన సూచించారు.

# త్వరలో భారతీయ భాషల్లో వైద్య విద్య

## ప్రధాని మోడీ



**పాట్నా-సూర్య వాస్తవం:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. అలాగే, దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ని ప్రధాని కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. కాగా, ఈ సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నీతీష్‌కుమార్ ప్రధాని పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించారు. అయితే నితీష్‌ను మోడీ నిలువరించారు. కాగా, మోడీ పాదాలకు నీతీశ్ నమస్కరించేందుకు ప్రయత్నించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి కావడం గమనార్హం. జూన్‌లో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రధానిని కలిసిన సందర్భంలోనూ, అంతకుముందు లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ నవాదాలో నిర్వహించిన ఓ సభలో ప్రధాని పాదాలను తాకడానికి నితీష్ ప్రయత్నించారు.

# డీఎస్సీ నియామకాలకు ప్రభుత్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

సమస్య తరచూ ఇబ్బంది పెడుతోంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. 'చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఈ ఏడాది ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేస్తాం.' అని తెలిపారు.

**త్వరలో నోటిఫికేషన్ : నారా లోకేష్**

1998 డిఎస్‌సికి సంబంధించి పెండింగ్‌లో 595 పోస్టులున్నాయని, సభ్యులు ఇంకా ఎక్కువ మందిని భర్తీ చేయాల్సి ఉందని చెబుతున్న నేపథ్యంలో మరోసారి పరిశీలించి వారికి న్యాయం చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. డిఎస్‌సికి సంబంధించి పెండింగ్‌లో 4,534 పోస్టులుండగా, అందులో 3,939 పోస్టులు భర్తీ అయ్యాయన్నారు. క్వాలిఫైడ్ అభ్యర్థులు ప్రజావేదికలో తనను కూడా కలిశారని లోకేష్ తెలిపారు. 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగ్స్ విషయంపై బిజెపి శాసనసభా పక్ష నాయకుడు విష్ణుకుమార్‌రాజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఎంటిఎస్ కింద నియమించిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఉండవని, వారికి 60 ఏళ్ల రిటైర్‌మెంట్ విషయంపై సిఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో 11 డిఎస్‌సిలు నిర్వహించి 1.5 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేశామని, అందులో 9 డిఎస్‌సిలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలోనే వేశామన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డిఎస్‌సి ఫైల్‌పైనే పెట్టారన్నారు. గతంలో డిఎస్‌సిపై పడిన లీగల్ కేసులను స్టడీచేసి లీగల్ లిటిగేషన్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి లోకేష్ సభకు తెలిపారు. త్వరలో బెస్ట్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు వచ్చే ఏడాదికి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేస్తామని పేర్కొన్నారు.





**రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీ పూర్తి**

2019లో నిర్ణయించిన స్థలంలోనే వచ్చే రెండేళ్లలో సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ట్రైబల్ వర్సిటీ స్థలం మార్చి ఐదేళ్లు పనులు ముందుకు సాగకుండా జాప్యం చేశారన్నారు. విజభన చట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు. 2014-19 మధ్య సిఎం చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిచ్చారని, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సెక్టార్ వైజ్ ఫోకస్ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. విభజన చట్టంలో రాష్ట్రానికి కేటాయించిన విద్యాసంస్థలను కూడా వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలోనే ట్రిపుల్ ఐటిలకు భూములు కేటాయించారన్నారు. ఆయా విద్యా సంస్థలకు పెండింగ్‌లో ఉన్న రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**విశాఖ మెట్రో ప్రతిపాదనలు సిద్ధం: నారాయణ**

కేంద్ర ప్రభుత్వానికి పంపి విశాఖవాసుల మెట్రో కల సాకారం చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుంది' అని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. గాజువాక, అనకాపల్లి ఎమ్మెల్యేలు పల్లా శ్రీను, కొణతాల రామకృష్ణ తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి పై వివరణ ఇచ్చారు.

**అదితి ప్రశ్న... లోకేశ్ సమాధానం భేష్: స్పీకర్ అయ్యన్న**

ప్రశ్నోత్తరాల ముగింపులో సభాపతి అయ్యన్న మాట్లాడుతూ, 'సభ్యుల సుదీర్ఘ ప్రసంగాలతో సమయం వృథా అవుతోంది. సభ్యులు క్లుప్తంగా సమస్యలు సభ దృష్టికి తీసుకొస్తే అంతే క్లుప్తంగా మంత్రులు సమాధానం ఇవ్వాలి. ఈ రోజు (బుధవారం) ప్రశ్నోత్తరాల్లో విజయనగరం ఎమ్మెల్యే అదితీ గజపతిరాజు చాలా క్లుప్తంగా సమస్యను సభ దృష్టికి తెచ్చారు. మంత్రుల్లో నారా లోకేశ్ చెప్పాల్సిన సమాధానం సూటిగా చెప్పారు' అని సభాపతి ప్రశంసించారు.

# విజనరీ ఉన్న నేత చంద్రబాబు

- అమరావతిని అద్భుతంగా తయారు చేస్తారు
- పిల్లల్లో శాస్త్రీయ ఉత్సుకత పెంచాలి
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ రవిశంకర్

**విజయవాడ-సూర్య వాస్తవం:** సీఎం చంద్రబాబు మంచి విజనరీ ఉన్న నాయకుడని ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ రవిశంకర్ వ్యాఖ్యానించారు. ఆయన అమరావతిని అద్భుతంగా తయారు చేస్తారన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో విజయవాడలోని బబ్బూరి గ్రౌండ్స్‌లో బుధవారం రాత్రి 'గానం-ధ్యానం-జ్ఞానం' పేరిట జరిగిన మహాసత్సంగ్ కార్యక్రమంలో రవిశంకర్ పాలొని మాట్లాడారు. జీవితం ఒక మహావృక్షమని, దానికి ఉండే వేళ్లు పురాతనమైతే, ఆకులు, పూలు నూతనమని ఆయన చెప్పారు. పిల్లల్లో శాస్త్రీయ ఉత్సుకతను తల్లిదండ్రులు పెంచాలన్నారు. అనేక విశేషాల సమ్మేళనమే సంస్కృతి అని, ప్రజలంతా వసుధైక కుటుంబంలా ఉండాలన్నారు. జీవితంలో ఒత్తిడితో ఎంతోమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఆత్మహత్య భావనను ఆధ్యాత్మిక శక్తి ద్వారా దూరం చేసుకోవచ్చునని ఆయన సూచించారు. ప్రపంచశాంతి కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్ పనిచేస్తోందని, ప్రపంచంలో 25 వేలమంది ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో టీచర్లుగా 10 వేల కేంద్రాల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. గానం, ధ్యానం, జ్ఞానం మనిషి జీవితాన్ని మలుపు తిప్పుతాయని చెప్పారు. రాజధాని అమరావతికి, కృష్ణానదికి చెంతనే ఉన్న విజయవాడను హ్యాపీయెస్ట్ సిటీ చేయడానికి ప్రజలు కంకణం కట్టుకోవాలని గురూజీ రవిశంకర్ కోరారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారితో రవిశంకర్ 15 నిమిషాలపాటు ధ్యానం చేయించారు.



**చంద్రబాబును కలిసిన రవిశంకర్**

ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన నివాసంలో గురూజీ రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. రవిశంకర్‌కు సీఎం సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం అనేక విషయాలపై వారిద్దరు ముచ్చటించుకున్నారు.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

## మాడ వీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి దర్శనం

**తిరుమల-సూర్య వాస్తవం:** కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో బుధవారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ ఝామున 4.30 నుండి 5.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. అక్కడక్కడా చిరు జల్లులుల కురవడంతో ఘటాటోపం లోపల స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**ప్రాశస్త్యం..**

పురాణాల ప్రకారం శ్రీ వైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ పెరుమాళ్ కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.





**నంబదువాన్ కథ**

కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తాను శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు.

# హార్టికల్చర్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కడప - సూర్య వాస్తవం:** వీ.ఎన్ పల్లి మండలంలోని ఎస్ పాలగిరి గ్రామంలోని హార్టికల్చర్ పంటలైన చీని, నిమ్మ, చెనక్కాయ పొలాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంటల పెట్టుబడి, మార్కెటింగ్, దిగుబడి, ఆదాయాలు తదితర అంశాలపై ఆరా చేశారు. అనంతరం అదే గ్రామంలోని కమ్యూనిటి ఫాం పాండ్‌ను, ఉద్యాన శాఖ ప్యాక్ హౌస్‌లను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.

## బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ పరిశీలన




**కడప - సూర్య వాస్తవం:** పులివెందుల మండలం బ్రాహ్మణ వారి పల్లిలోని బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, బనానా ప్రాసెసింగ్ క్లస్టర్లను వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అరటిపండ్ల స్టోరేజ్ విధానం, ప్రాసెసింగ్, ఎక్స్పోర్ట్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డిఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్పీడీసీఎల్ జిల్లా విజిలెన్స్ సీఐగా నరసింహారెడ్డి

**కడప - సూర్య వాస్తవం:** ఏపీ ఎస్పీడీసీఎల్ కడప జిల్లా విజిలెన్స్ సిఐగా బుధవారం బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డి ఈయన గతంలో ప్రొద్దుటూరు టూటౌన్. కడప చిన్న చౌక్‌లో సిఐగా పని చేశారు.



## పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలి




**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** మండలంలోని బుసిరెడ్డి పల్లి, పాపా సాహెబ్ పేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రబి 2024-25 సంవత్సరానికి గాను పంటల బీమా ప్రీమియం ఇకమీదట రైతులే చెల్లించవలసి ఉంటుందని అంతేకాకుండా ప్రతి రైతు పంటల బీమా చేయాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, ఈ అవకాశం డిసెంబర్ 15 వరకు మాత్రమే ఉంటుందని తెలియజేశారు. మినుము పంట పూత దశలో ఉన్నది కావున 13 0 45 10 గ్రాములు లీటర్ నీటికి తయోడికార్బ్ రెండు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి బోర్లు ఉన్న రైతులు డ్రిప్పు స్రింకర్లు రాయితీ మీద పెట్టుకోవచ్చని రైతులకు తెలియజేశారు. డ్రిప్పు 5 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీ 5 కన్నా ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులకు 70 శాతం సబ్సిడీ, స్ప్రింక్లర్లు 50% రాయితీ మీద ఇవ్వడం జరుగుతుంది. కావలసినవారు ఆర్ఎస్కే పరిధిలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని పద్మజ, సురేష్, సింధుజ, రైతులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న కలెక్టర్



**నందలూరు - సూర్యవాస్తవం:** 14 నవంబర్ నంద లూరులో ప్రసిద్ధి గాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామిని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్‌తో మేడ విజయ్ శేఖర్ రెడ్డి కలిసి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. తదుపరి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయములో అధికార కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సమావేశంలో వివిధ మైన సమస్యలకు పరిష్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అధికార పార్టీ ప్రతినిధి మేడ విజయశేఖర్ రెడ్డి కలెక్టర్‌ని శాలవాతో ఘనంగా సన్మానం చేసి పలు విషయాలు చర్చించినారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు భువన పోయిన లక్ష్మయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆడుపూరు సర్పంచి భాస్కర్ రెడ్డి, మదనమోహన్నపురం సర్పంచి యానాది, లేపాకు సర్పంచ్ నరసయ్య, ఎల్లంరాజు పల్లి సుబ్బారెడ్డి, రమేష్ బాబు తెలుగుదేశం పార్టీ పాటూరుచెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో విత్తనశుద్ధి శ్రేయస్కరం




**సిద్దవటం - సూర్యవాస్తవం:** వరి సాగు చేస్తున్న రైతులు సుడోమోనాస్ తో విత్తన శుద్ధి చేయడం మంచిదని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ తెలిపారు. సిద్ధవటం మండలంలోని బొగ్గిడివారి పల్లి, పెద్దపల్లి రైతు సేవా కేంద్రాలను బుధవారం బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రిజిస్టర్లు, రికార్డులను సూక్ష్మ స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సూక్ష్మ సేద్యం వివరాలు, రైతులు డ్రిప్ ఇరిగేషన్ కొరకు రిజిస్ట్రేషన్, పరికరాల సరఫరా వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ- పంట నమోదు ప్రక్రియ ఈ నెల 17 నుంచి రబీ సీజన్ కు సంబంధించి ప్రారంభం అవుతుంది కాబట్టి పంటలు సాగుచేసిన రైతులు అప్రమత్తంగా ఉండి తప్పని సరిగా నమోదు చేయించుకోవాలన్నారు. పీఎం కిసాన్ లబ్ధి పొందాలంటే ప్రతి అర్హత కలిగిన కుటుంబం ఎన్.పి.సి.ఐ సర్వే చేయించుకుని బ్యాంకు ఖాతాతో లింక్ చేయించుకోవాలన్నారు. రైతులు ఈకేవైసీ తప్పని సరి అని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు చనిపోయిన కుటుంబాలను ఆన్లైన్ లో డిలీట్ చేయాలన్నారు. డెత్ సర్టిఫికెట్ సంబంధిత సచివాలయంలో తీసుకోవాలని తెలిపారు. రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచాలని ఖాళీ భూముల సర్వే నెంబర్ లు మ్యాప్ చేసి పంటలు సాగు చేయించాలన్నారు. అనంతరం నేకనాపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం సిద్ధవటం మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి (వాన పాములు రకం) పొలాన్ని సందర్శించారు. 75 రోజుల పంట కాలం కలిగిన వరి పంటకు ఎకరాకు యూరియాతో పాటు 25 కిలోలు పోటాష్ తప్పని సరిగా వాడాలన్నారు. గింజ నాణ్యతతో పాటుగా నూక కాకుండా వుంటుందని రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రస్తుత వరి కోత అనంతరం నువ్వులు సాగు చేపడతామని రైతులు తెలిపారన్నారు. ట్రై కోడేర్మా విరిడి అనే తెగుళ్ల మందు తో విత్తన శుద్ధి అవసరమన్నారు. వరి సాగు చేస్తున్న రైతులు సుడోమోనాస్ తో విత్తన శుద్ధి చేయడం మంచిదన్నారు. రైతులు సస్య రక్షణ మరియు ఎరువుల వాడకం, రకాల ఎంపిక కొరకు తప్పని సరిగా రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు లేదా మండల వ్యవసాయ అధికారిని క్రమం తప్పకుండా సంప్రదించాలన్నారు. ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి రైతు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రబీ పంటల సాగు ప్రణాళిక, బీడు భూముల వినియోగంపై, వినూత్న సాగు పద్ధతులు, వివిధ ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు బి. సందీప్ సింహ యాదవ్, ప్రేమ్ సందీప్, రైతులు పిడుగు ఎల్లారెడ్డి, ఉద్దండపు శీనయ్య, పిడుగు సుబ్బారెడ్డి, వీరణాల రామచంద్ర, జ్యోతి ఎల్లారెడ్డి తదితర రైతులతో పాటు సర్పంచ్ అయ్యం ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక అవసరాలకా..? విక్రయించుకునేందుకా..?



**సిద్దవటం - సూర్యవాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానం అంటే గ్రామ అవసరాల వినియోగానికా? లేక విక్రయించుకునేందుకా? అని జంగాలపల్లి ప్రజలు అధికారులకు సూటిగా ప్రశ్నించారు. సిద్దవటం మండలంలోని జంగాలపల్లి పెన్నానది నుంచి ఇసుకను తరలించేందుకు కమ్మపాలెం గ్రామానికి చెందిన కొందరు ప్రయత్నించగా అక్కడ వ్యవసాయ మోటార్ల పైప్ లైన్లు ఉండడంతో పార్టీలకు అతీతంగా జంగాలపల్లి గ్రామ ప్రజలు అడ్డుకుని పెన్నానదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా దారికి అడ్డంగా గాడి తీశారు. గత రెండు రోజుల నుంచి జంగాలపల్లి ప్రజలకు కమ్మపాలెం వాసులకు మధ్య వివాదం జరుగుతుంది. తమ గ్రామ పెన్నానది నుంచి కమ్మపాలెం గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అట్లూరు, బద్వేలు, కడప ప్రాంతాలకు తరలించడం జరుగుతుందన్నారు. కేవలం వారికి చెందిన ట్రాక్టర్లు మాత్రమే ఇసుకను తరలించేలా అట్లూరు కు చెందిన ట్రాక్టర్లను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు అట్లూరు వాసులు తమ రోడ్డు గుండా కమ్మపాలెం ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇలా ఇసుక ట్రాక్టర్ల వల్ల ఏదయినా ప్రమాదం జరిగితే మీరు బాధ్యత వహిస్తారా? వ్యవసాయ మోటార్ల పైప్ లైన్ దెబ్బతింటే నష్ట పరిహారం చెల్లిస్తారా? అని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ను జంగాలపల్లి ప్రజలు సూటిగా ప్రశ్నించారు. తమ గ్రామం నుంచి కాకుండా కమ్మపాలెం, సిద్దవటం వద్ద పెన్నానది నుంచి ఇసుకను తోలుకోవచ్చు కదా తమ వ్యవసాయ మోటార్ల పైప్ లైన్ దెబ్బటింటే మా పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇసుక అమ్ముకునే వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమపై ఒత్తిడి చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఇంచార్జి తహసీల్దార్ మాధవి లత ను వివరణ కోరగా జంగాలపల్లి నుంచి ఇసుకను తోలుకునే విషయంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి వ్యవసాయ మోటార్ల వద్ద నుంచి ఇసుక తరలించకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇసుకను ఎక్కడి నుంచి తోలాలో ఒక ప్రొసీడింగ్ కూడా ఇవ్వనున్నామన్నారు. ఇసుక గ్రామ అవరాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. జంగాలపల్లి గ్రామస్తులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఎమ్మెల్యేలకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారు..?



**కమలాపురం - సూర్య వాస్తవం:** రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ్యులకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం ఇక రాష్ట్రాన్ని మంచిగా ఎలా పరిపాలిస్తుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ప్రభుత్వ తీరును విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం నాడు అసెంబ్లీకి హాజరైన అధికార పార్టీ కూటమి శాసనసభ్యులు తమకు భోజనం సరిగా పెట్టలేదంటూ తాము తినే భోజనం ఏమాత్రం రుచిగా లేదంటూ సరైన భోజనం లేక తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఫిర్యాదు చేయడంసుదీర్ఘ పరిపాలన అనుభవం అని చెప్పుకునే ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేల భోజనం విషయంలో చివరకు స్పీకర్ ద్వారా మంచి భోజనం కోసం సిఫార్సు చేపించుకునే పరిస్థితికి ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలకుల తీరు దిగజారడం శోచనీయమన్నారు. అసెంబ్లీలో సమావేశాల నిర్వహణ కోసం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తున్నప్పటికీ మంచి భోజనం శాసనసభ్యులకే పెట్టకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కక్షపూరిత వాతావరణం సృష్టించడానికి శ్రద్ధ పెడుతున్న పాలకులు ఎమ్మెల్యేలకు మంచి భోజనం పెట్టడంలో శ్రద్ధ తీసుకోక పోవడం శాసనసభ్యులను అవమానపరిచినట్లే అని అన్నారు. వైసిపి గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభ్యుల్లో ఒకరు కూడా అసెంబ్లీలో భోజనం బాగోలేదని ఫిర్యాదు చేయలేదన్నారు. ఎమ్మెల్యేలకు అన్ని వసతులు సమకూర్చిన ఘనత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. శాసనసభ్యులకే మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం ఇక సూపర్ సిక్స్ పథకాలు ఏమి అమలు చేస్తుందని అనుమానం రాష్ట్ర ప్రజలకు కలుగుతోందన్నారు. సోషల్ మీడియా వ్యతిరేక పోస్టులపై చర్యల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన అధికారపక్షం రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం పట్ల శ్రద్ధ కనపరచకపోవడం విచారకరమన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి పాలకులు కృషి చేయాలని ఆయన సూచించారు.

# గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**చింతకొమ్మదిన్నె - సూర్యవాస్తవం:** 57 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం చింతకొమ్మదిన్నె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కులాయి బాబు, ఈవోపీఆర్డీ వెంకట సుబ్బారెడ్డి ల చేత గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేయడం జరిగినది. ఎంపీడీవో గారు మాట్లాడుతూ గ్రంథాలయంలో పలు రకాల పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉన్నాయని వృద్ధులకు పురాణాలు, విద్యార్థిని విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, చిన్నపిల్లలకు కథల పుస్తకాలు, అందరూ పుస్తకాలను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చింతకొమ్మ దిన్నె శాఖ గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20 వ తేదీ వరకు 57 వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఇబ్రహీం తెలిపారు. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన పోటీలు వ్యాసరచన చిత్రలేఖన, వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు 20 వ తేదీ వారోత్సవాల ముగింపు రోజు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను స్థానిక గ్రంథాలయములో నమోదు చేసుకోవాలని గ్రంథాలయాధికారి తెలిపారు.

# రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి



**చెన్నూరు - సూర్య వాస్తవం:** మండలంలోని చిన్నమాచుపల్లి, నర్సారెడ్డి పల్లె గ్రామాల్లోని రైతులకు భూసార పరీక్షలు ఎలా నిర్వహించుకోవాలో, పంటలకు సంబంధించి ఏ ఏ మందులు, ఏ ఏ ఎరువులు ఎప్పుడు వాడాలో వంటి విషయంపై బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వై శంకర్ నాయక్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులు భూసార పరీక్ష ఆధారిత ఎరువులు వాడుకోవాలని ముఖ్యంగా సూటి ఎరువులైనటువంటి సింగిల్ సూపర్ ఫాస్ట్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలని తెలియజేశారు. అలాగే యూరియా పొటాషి ఎరువులను మాత్రమే పై పాటుగా వేయాలని పాస్ఫేట్ ఎరువులను పైపాటిగా వేయరాదని తెలియజేశారు. వరిలో కాండం తొలుచుపురుగు నివారణకు గుళికలను రెండు మూడు సార్లు వేస్తున్నారని అలా చేయడం వలన భూమిలో సమతుల్యం నశిస్తుందని కాబట్టి అవసరమైనప్పుడు ఒకసారి వేసుకుంటే సరిపోతుంది అని తెలియజేశారు. వరిలో కంకినల్లి వంటివి గమనించి ప్రిఫెనోఫోస్ రెండు మిలి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేశారు .రబి సీజన్ పంట నమోదు ఈ పంట చేసుకోవాలని తెలియజేశారు. నానో యూరియా మరియు నానో డి ఏ పి వాడుకొని రసాయన ఎరువుల వాడకం తగించాలని తెలియజేశారు.రబి సీజన్ నుండి పంట నమోదు చేసుకొని ఇన్సూరెన్స్ ప్రీమియంను రైతులు చెల్లించుకోవలసినదిగా తెలియజేశారు. మినుము నువ్వులు మొదలగు పంటలకు డిసెంబర్ 15 లోపల వరికి డిసెంబర్ 31 లోగా చెల్లించాలని ఆయన రైతులకు సూచించారు .మండలంలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి వారికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి ఇందిరా, గ్రామ వ్యవసాయ సలహాయకులు రెడ్డి బాషా, సి.టి.కమలి, రెడ్డి నాగేశ్వరి, చరణ్ కుమార్ రెడ్డి, యు సునీల్, మహమ్మద్ రఫీ, ప్రకృతి వ్యవసాయ వెంకటయ్య ,చిన్న నరసింహులు పాల్గొన్నారు.

# రబీ పంటలకు పంటల బీమా సదుపాయం

- ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు - సూర్య వాస్తవం:** రైతులు రబీ సీజన్లో వేసిన పంటలకు పంటల బీమా సదుపాయం కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కృష్ణం పల్లె గ్రామంలో నిర్వహించారు. అమర్నాథ్ రెడ్డి సీజన్లో సాగుచేసిన పంటలకు భీమా చేసుకునే సౌకర్యం ఉన్నదన్నారు. కావున రైతులు డిసెంబర్ 15 వ తేదీ లోపల పంటల భీమా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. నువ్వు, జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించి, యజమాని పద్ధతులు సస్యరక్షణ చర్యలు రైతులకు తెలియజేయడమైనది. అలాగే విత్తన మొక్కజొన్న, జొన్న సాగు చేసిన రైతులు తప్పకుండా విత్తన కంపెనీల నుంచి అగ్రిమెంట్ తీసుకోవాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు యువ తేజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి



**ములకలచెరువు - సూర్య వాస్తవం:** మదనపల్లి రింగ్ రోడ్డు వద్ద గల శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళన సభకు మహా జననేత, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గురువారం 14వ తేదీ మదనపల్లికి వస్తున్న సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6, మండలాలకు చెందిన మాదిగలు, మాదిగ ఉప కులాలకు చెందినవారు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని, తంబళ్లపల్లి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగలు కోరారు. బుధవారం ములకలచెరువు మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం, అధ్యక్షతన ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఈ పోరాట ఫలితమే ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటవ తేదీ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను దేశంలో ఆ ఆ రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవచ్చునని తీర్పు ఇవ్వడం జరిగింది. మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణను 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వర్గీకరణను చేసుకునేందుకు అనుమతి పొంది మాదిగలు మాదిగ ఉపకులాలకు ఎంతో ప్రయోజనాన్ని కల్పించిన మందకృష్ణ మాదిగ మదనపల్లిలో జరిగే మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. మాదిగ మాదిగ ఉపకులాలకు వర్గీకరణ ఫలాలను అందించి మొట్టమొదటిసారిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రమైన మదనపల్లి కు వస్తున్న సందర్భంగా తంబళ్లపల్లి మదనపల్లి పుంగనూరు పీలేరు నియోజకవర్గాల మాదిగలు మాదిగ ఉపకులాలు మందకృష్ణ మాదిగకు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం తంబళ్ళపల్లి నియోజకవర్గంలో మాదిగలు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలియజేశారు. మీరు వెంట ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్టు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళను బుధవారం అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎక్సైజ్ ఎస్సై జబీవుల్ల బుధవారం తెలిపారు. నిందితురాలు అరెస్టుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె ఎక్సైజ్ సీఐ భీమ్లింగం ఆదేశాలతో మండలంలోని సిటిఎం రోడ్డు, ఆరోగ్యవరంలో చింతచెట్టు కింద రూ. 4,350 విలువచేసే 90 ఎం.ఎల్ సిల్వర్ కప్ టెట్రా ప్యాకెట్లు 108 బ్యాగులో ఉండడం గుర్తించి ఆమె వద్ద సోదాలు జరపగా కర్ణాటక మద్యం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే ఆమెను మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది అలీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనికి జాబ్ కార్డు కలిగి ఉండాలి




**దువ్వూరు - సూర్య వాస్తవం:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఉపాధి హామీ మైదుకూరు క్లస్టర్ ఏపీడి సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపీడీవో సభ భవనం నందు మండలంలోని ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దువ్వూరు మండలం ప్రతి జాబ్ కార్డును పునః సమీక్షించాలని తెలిపారు. ఎందుకంటే ఆ గ్రామ పంచాయతీలో ఎవరైనా చనిపోయి ఉన్న, లేదా జాబ్ కార్డు కలిగి ఉండి వారు ప్రస్తుతం ఆ గ్రామములో లేకుండా వేరే ప్రాంతంలో ఉన్నట్లయితే అలాంటి వారిని సర్వే చేసి గ్రామ సభ పెట్టి తొలగించాలి అని అన్నారు. ఉన్నతి అనే ప్రోగ్రామ్ ద్వారా 100 రోజులు ఎవరైతే పని చేసిన వారు ఉన్నారో వారి కుటుంబంలో పదవ తరగతి, ఆ పైన చదువుకున్న వాళ్ళు ఉన్నట్లయితే వారికి నచ్చినటువంటి నైపుణ్యత కలిగినటువంటి శిక్షణ ఇచ్చి కనీసం నెలకు పదివేల రూపాయలను సంపాదించుకొనేటటువంటి సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పశువుల షెడ్లు మండలంలో శాంక్షన్ అయిన వారు, వెంటనే పనులు ప్రారంభించి వాటన్నింటినీ నెల లోపల పూర్తి చేయవలసిందిగా తెలియజేశారు. పల్లె పండుగలో భాగంగా ఆ గ్రామములో ఇప్పటివరకు ఏ పనులకు ఎంత ఖర్చు పెట్టి ఉన్నారో ఆ సమాచారాన్ని ప్రతి గ్రామపంచాయతీ నందు సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డు తప్పకుండా వ్రాయించాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్, ఈసీ ఇందిరా ప్రియాంక, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు తనిఖీ



**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన దువ్వూరులో ప్రొద్దుటూరు రోడ్డులో నూతనంగా వేస్తున్న సిమెంట్ రోడ్డును పంచాయతీరాజ్ డి ఈ బి.పి.మధు సుదన్ బాబు బుధవారం తనిఖీ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన నిధులతో సిసి రోడ్లు వేస్తున్న సందర్భంగా డి ఈ మధుసూదన్ దువ్వూరులోని రోడ్డుతో పాటు, మండలంలో పలు గ్రామాలలో వేస్తున్న సిసి రోడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి ఈ మధుసూదన్ బాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. డిఈ వెంట ఏఈ పి.సుబ్రహ్మణ్యం, ఇంజనీర్ అసిస్టెంట్లు సురేంద్ర, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో అన్నదానం మహా పుణ్యం



**వీరబల్లి - సూర్య వాస్తవం:** కార్తీక మాసంలో అన్నదానం మహా పుణ్య కార్య క్రమమని ఎస్సై మోహన్ నాయక్ తెలిపారు. బుధవారం హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన వన భోజనాల కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్తీక మాసంలో బంధువులు, స్నేహితులుతో కలసి చెట్ల నీడలో కలసి భోజనం చేస్తే మంచిది అన్నారు. కార్తీక మాసం వచ్చింది అంటే ప్రతి ఇంట్లో ఒక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమం లో పాల్గొన్నవారి చేత యోగ గురువులు సతీష్, జంగమయ్య, నటరాజ్ మెడిటేషన్ గురుంచి వివరించారు. అనంతరం ఎస్సై మోహన్ నాయక్ ను శాలువా జ్ఞాపిక తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఏఎస్సై వెంకటేశ్వర్లు,రాజశేఖర్, రాజేంద్ర, శేఖర్, రమణ, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే చట్టాలపై అవగాహన



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** విద్య ద్వారానే చట్టాలపై అవగాహన లభిస్తుందని మదనపల్లె డి.ఎస్.పి కొండయ్య నాయుడు, బిటి కాలేజ్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి లు తెలిపారు. బుధవారం స్థానిక బిటి కళాశాల మైదానంలో తిరుపతి సిఐడి కార్యాలయం వారి ఆధ్వర్యంలో దళిత వర్గాల సాధికారిక, వారిపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణకై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె డీఎస్పీ, బీటీ కాలేజ్ ప్రిన్సిపాల్‌తో పాటు ఎస్సీ కార్పొరేషన్ అధికారి జయప్రకాష్, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ప్రభాకర్ రెడ్డి, ఏపీపీ వీరాంజనేయులు, తాసిల్దార్ ఖాజాబీ, డిటి కుమారి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు, కౌన్సిలర్ ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధన కేవలం విద్య అభ్యసించడం ద్వారానే సాధ్యమవుతుందని ప్రస్తావించారు. భారత రాజ్యాంగం, ఎస్సీ ఎస్టీ చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని వివరించారు. జస్టిస్ పొన్నయ్య కమిషన్ ఎస్సీ, ఎస్టీ కేసుల పై ప్రభుత్వానికి నివేదించిన మార్గదర్శకాలను వివరించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థానాల్లో కొలువుతీరి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు సత్వరమే స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువ ఉత్సవ్‌ను విజయవంతం చేయండి



**మైదుకూరు - సూర్య వాస్తవం:** నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో 16 నవంబరు 2024 యోగి వేమన విశ్వవిద్యాలయం కడప నుందు జిల్లా స్థాయి యువ ఉత్సవాలల్లో 15 సంవత్సరాలు దాటినా యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సిబిఐటి చైతన్య భారతి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా..శృతి పిలుపునిచ్చారు. ఈ యువ ఉత్సవ్ లో"ఇండియా ఏ2047" అనే అంశం పై పెయింటింగ్, కవితవ్యం, మొబైల్ ఫోటోగ్రఫీ, డిక్లేమసిన్ విభాగాలలో వ్యక్తిగత పోటీలు, కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్ (గ్రూప్), సైన్స్ ఎక్విబిషన్ మేళా పోటీలలో గ్రూప్, వ్యక్తిగత పోటీలు ఉంటాయని, ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయికి పంపబడును అలాగే గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతుల తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ ఉంటాయన్నారు. కావున జిల్లా లోని యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీలలో పాల్గొని తమ ప్రతిభ ను నిరూపించుకోవాలని అన్నారు. ఈ "యువ ఉత్సవ్" కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యువ ఉత్సవ్‌లో తమ పేర్లు నమోదు కొరకు 9177616677 మొబైల్ నెంబర్ సంప్రదించలన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్ర వాలేంటరీలు వాగ్దాడం శివ శంకర్, గంగదేవర తరుణ్ కుమార్ కాలేజీ ప్రిన్సిపాల్ కి గోడ పత్రికలు, ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.

# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** బెల్ట్ షాపు నిర్వాహకుడిని బుధవారం కురబలకోట మండలంలో అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ మహిళా ఎస్ఐ డార్కస్ తెలిపారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి వివరాలు.. విజయవాడ టాస్క్ ఫోర్సు సీఐ శ్రీనివాసమూర్తి సిబ్బందితో వచ్చి కురబలకోట మండలం, ముదివేడు బస్ స్టాప్ వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 52 ఆంధ్ర మద్యాన్ని బాటిళ్లను అదే పంచాయతీ, దిగువ గొల్లపల్లి కు చెందిన రెడ్డప్ప (41) కలిగి ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన నిందితుడి వద్ద మద్యం సీజ్ చేసి, మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు అనంతరం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

# పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి మండలం లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్వాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18 తేదీన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయంల వద్ద పేదలతో వ్యక్తిగత ఆర్జీలు అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పామిడి పట్టణం పరిధిలోని వి కే ఆదిరెడ్డి కాలనీలో సిపిఐ నాయకులు బుధవారం పర్యటిఎన్నికలు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర కార్యదర్శి బి కేశవ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఈ నెల 18 న సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు లో పేదల తో కలిసి ఇళ్ల స్థలాలకు వ్యక్తిగత అర్జీలను 18 వ తేదీ గ్రామ వార్డ్ సచివాలయాల్లో అందించాలని కోరారు. చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చి 5 నెలలు పూర్తి కావస్తున్నప్పటికి ఇళ్ల స్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలు గా వున్నారని అన్నారు. పామిడి



లో ప్రభుత్వ భూములు కొంతమంది రియల్ ఎస్టేట్ కి చెందిన వారు పేదలు దగ్గర నుండి కొనుగోలు చేసి ప్లాట్ లు వేసి అమ్ముతున్నారని,ఈ విషయం పై రెవిన్యూ అధికారులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోతున్నదని, రెవిన్యూ అధికారులే రియల్ ఎస్టేట్ చేసే వారికి సహకరిచడం ఏమిటని వారు ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకొని, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఆ భూముల్లో ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి రహీం కోరారు. పామిడి మండలం లో ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయని, భూమాఫియా చేతుల్లోకి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్. రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి రహీం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుసూర్యనారాయణ. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓంకార్,ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య సారాంబి. సిపిఐ సీనియర్ నాయకులు. చౌడప్ప, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల పట్టివేత

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం లోని కృపానందనగర్ లో ఉంటున్న ఓ ప్రభుత్వ టీచర్ ఇంట్లో గత నెల చివరి వారంలో దొంగతనం జరిగింది. 21 తులాల బంగారు నగలు చోరీ అయినట్లు రెండ్రోజుల కిందట గుర్తించి అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన సి.ఐ ఎం.శ్రీకాంత్ దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో ...ప్రధాన నిందితుడు విజయ్ కుమార్ సింగ్, వయస్సు 41 సంవత్సరాలు, బీహార్ రాష్ట్రము అయితే ప్రస్తుతం స్థానిక అరవింద నగర్ లో నివాసముంటున్నారు. పచ్చబొట్లు రాస్తూ జీవనం గడుపుతున్నాడు. సదరు టీచర్ కుటుంబంతో ఇతనికి మరియు ఇతని భార్య కుమారి నైనాలకు పరిచయం ఉంది. అప్పుడప్పుడు సదరు ఉపాధ్యాయుడి ఇంటికి వెళ్లొచ్చేవారు. ఆ ఇంట్లో బంగారు నగలు ఉండటాన్ని గమనించి గత నెల చివరి వారంలో 21 తులాల బంగారు నగలు ఉన్న బాక్సును విజయకుమార్ సింగ్ ఎత్తుకెళ్లాడు. ఈ బంగారాన్ని ఈ ఇద్దరితో పాటు గార్లదిన్నె మండలం ముకుందాపురంకు



చెందిన జెన్నె వనూర్ స్వామిలు ఓ ప్రయివేట్ బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నారు.ఇదిలా ఉండగా... తమ ఇంట్లో ఉంచిన 21 తులాల బంగారు నగలు బాక్సు చోరీకు గురైనట్లు గుర్తించి టూటౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈకేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సి.ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి ఫిర్యాదు ఇచ్చిన 2 రోజుల్లో ఛేదించి విజయకుమార్ సింగ్, కుమార్ నైనా మరియు జెన్నె వన్నూరుస్వామిలను అరెస్టు చేశారు. పుట్టింటి వారు కానుకగా ఇచ్చిన నగలు చోరీకి గురైనా పోలీసులు రికవరీ చేసివ్వడంతో సదరు ఉపాధ్యాయుడి భార్య హర్షం వ్యక్తం చేశారు. టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, ఎస్.ఐ రుషేంద్ర బాబు, ఏ.ఎస్.ఐ శ్రీనివాసులు, హెచ్.సీలు తిరుపతయ్య, అమర్, వేణు గోపాల్, పీసీ సుధాకర్, సిబ్బందిని ఎస్పీ జగదీష్ అభినందించారు.

# మానవత్వం చాటిన డిస్కవర్ అనిల్ కుమార్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని మురికి కాలువలు దిగి పని చేసే పారిశుద్ధ్య కార్మికుల కోసం డిస్కవర్ అనిల్ కుమార్ ముంబై నుండి హై క్వాలిటీ గం బూట్స్ తెప్పించి ఒకటవ సర్కిల్లోని 14 సచివాలయాల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు దీని గురించి అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులను కాపాడుకోవడం నగరంలోని ప్రతి పౌరుని బాధ్యత అని చెప్పారు వారి బాగోగులు చూసుకోవడం కేవలం ప్రభుత్వం బాధ్యతే కాదు మన కోసం వాళ్ల ప్రాణాలు పణంగా పెట్టి పని చేసే పారిశుద్ధ కార్మికులు వారి బాగోగులు ప్రతి పౌరుని బాధ్యత అని చెప్పారు .ఈ గం బూట్లు ప్రాజెక్టులో భాగంగా మొదటి విడతలు సుమారు 150 మంది కార్మికులకు ఈ గం బూట్స్ అందజేస్తామని దీనికి




సుమారు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఈ గం బూట్స్ ను డంప్యాడ్లో పనిచేసే రాంగ్ పిక్కర్స్ కి కూడా అందజేసి డంప్యాడ్ లో వెళ్లే ప్రతి ఒక్కరు ఈ బూట్లు ధరించే విధంగా చేస్తామని అలా బూట్లు ధరించి డంప్యాడ్ లో వెళ్లే వారికి ప్రైసెస్ కూడా పెడతామని అనిల్ కుమార్ వెల్లడించారు.

## హెచ్ఎల్సీ నీటిని సక్రమంగా వినియోగించుకుందాం



**నార్పల - సూర్య వాస్తవం:** హెచ్ఎల్సి నీటిని సక్రమంగా వినియోగించుకుందామని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. బుధవారం నార్పల మండలం లోని తుంపెర డీప్ కట్ నుంచి కాలవ పరిసరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎల్సీ కాలవ తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ కు నీరు అందించేందుకు హెచ్.ఎల్.సి అధికారులు సక్రమంగా పనిచేయాలన్నారు దీనికి తోడు ఆయా నీటిపారకమున్న రైతులకు కూడా సమిష్టిగా కాలువ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి విషయానికి ప్రభుత్వంపై ఆధారపడకుండా రైతుల భాగస్వామ్యంతో కూడా బాగు చేసుకోవాలన్నారు. అందరూ కలిస్తే నీటి వాటా సక్రమంగా అందు తుందన్నారు. పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి చెరువులకు సక్రమంగా నీరు చేరేలా చూడాలన్నారు. రాబోయే సంవత్సరము కాలువ ఆధునికరణ పనులు తానే చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,హెచ్ఎల్సీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రజా ప్రతినిధులు ముఖ్యభూమిక



**నార్పల - సూర్య వాస్తవం:** తమ గ్రామానికి కావలసినటువంటి అభివృద్ధి పనులను చేపట్టడంలో ఎంపీటీసీలు సర్పంచ్ లు ముఖ్య భూమిక వహించాలని గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని ఈఓర్డి శైలజా రాణి తెలిపారు.బుధవారం మండల కేంద్రంమైన నార్పల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గంగావతి ఆధ్వర్యంలో మండలంలోని ఎంపీటీసి లు,సర్పంచులు పంచాయితీ కార్యదర్శులకు గ్రామాల సమగ్రాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీలో తీసుకోవలసిన మెళకువలు, సలహాలు, సూచనలు తెలిపారు. ఈసందర్భంగా ఈఓఆర్డి శైలజారాణి, శిక్షకుడు శ్రీనివాసులు,కీర్తన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. గ్రామాలలో చేపట్టవలసిన పనులు అభివృద్ధి కార్యక్రమాలు గురించి గ్రామస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఈఓఆర్డి శైలజారాణి, ఎంపిపి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా తెప్పతిరుణాల మహోత్సవం

- ఎమ్మెల్యే బండారు శ్రావణి తల్లిదండ్రులు బండారు రవికుమార్, లీలావతి



**నార్పల - సూర్య వాస్తవం:** శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ అసెంబ్లీలో ఉన్నందున శింగనమల శ్రీ రంగరాయల చెరువులో బుధవారం సాయంత్రం నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొని నేత్ర పర్వంగా ముగించారు. శింగనమల నియోజకవర్గము: శింగనమల మండల కేంద్రం లోని శ్రీరంగరాయల చెరువులో కార్తీక మాసం సందర్భంగా తెప్పతిరుణాల మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తల్లిదండ్రులు, టీడీపీ నాయకులు బండారు లీలావతి, బండారు రవి కుమార్లు పాల్గొన్నారు. శ్రీ సీతారామ లక్ష్మణ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి స్వాములను శ్రీరంగరాయల చెరువులో తెప్ప యందు ఉంచి, తెప్పోత్సవా సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజినల్ చైర్మన్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**పామిడి - సూర్య వాస్తవం:** బుధవారం రోజున టీడీపీ సెంట్రల్ ఆఫీస్ లో మైనార్టీ స్టేట్ అధ్యక్షులు షరీఫ్ భాయ్ మరియు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ను మర్యాద పర్వాకంగా కలిసిన తెలియజేసిన తెలియజేసిన పామిడి. టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిమల ప్రభాకర్ చౌదరి. మాజీ ఎంపిటిసి జింకల సంజయ్ కుమార్ మర్యాదపూర్వం కలవడం జరిగింది.



## సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు భరోసా

- మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా



పామిడి- సూర్య వాస్తవం: పామిడి లో టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకూ రూ.5లక్షల బీమా కల్పిస్తూ భరోసా ఉంటుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, బొమ్మ మోహన్, తెలిపారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల ప్రకారం బుధవారం రోజున పట్టణంలోని 10 వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించడం జరిగింది.100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. రూ. 10 వేలను మట్టి ఖర్చుల కింద పార్టీ అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుంకప్ప,అమాలి గోపాల్,కబీర్, రఫీ, తిమ్మప్ప, వలిపి రామాంజనేయులు, అభిరామ్, టిడిపి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## దామోదర తులసి కళ్యాణం

## తగ్గు దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణం లోని వెలసిన పురాతన తగ్గుదేవాలయంలో గురువారం ప్రాదోషాకాలం 7 గంటల నుండీ తులసి దామోదర కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు విశ్వనాథశర్మ మంత్ర ఉచ్చారణ మధ్య కళ్యాణం చేశారు. కాసంశెట్టి అమర్నాథ్ దంపతులు కళ్యాణం చేశారు. శయన ఏకాదశి రోజు విష్ణువు పవలించి ఉత్తాన ఏకాదశి రోజు యోగ నిద్ర నుండీ మేల్కొంటారు. ద్వాదశి రోజు బృందావనం చేరుకున్న రోజు న ప్రత్యేక పూజలు చేయడం ఆనవయుతి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు

- అనంతపురం స్పెషల్ మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ తీర్పు

- దర్యాప్తు అధికారులు, ఏపీపీ, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** తాళాలు పగులగొట్టి ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ అనంతపురం స్పెషల్ మొబైల్ కోర్ట్ మేజిస్ట్రేట్ శ్రీ సుజిన్ కుమార్ గారు తీర్పు వెలువరించారు. వివరాలు...09-08-2023 తేదీన బి కొత్తపల్లి గ్రామంలో రెండు ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. బాధితుల ఫిర్యాదుల మేరకు బుక్కరాయసముద్రం పోలీసు స్టేషన్లో కేసులు నమోదు చేసి నిందితుడు బుస్సే సుభాష్ ను అరెస్టు చేశారు. అనంతరం ఛార్జిషీటు వేశారు. ఈ కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నార్పల మండలం చింతవనం కొట్టాలకు చెందిన బుస్సే సుభాష్ కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ అనంతపురం స్పెషల్ మొబైల్ కోర్ట్ మేజిస్ట్రేట్ జె. సుజిన్ కుమార్ తీర్పు వెలువరించారు. సదరు కేసు విచారణలో బుక్కరాయసముద్రం సి.ఐ కరుణాకర్ చొరవ తీసుకొని సకాలంలో సాక్షులను కోర్టు నందు హాజరు పరచి శిక్ష పడే విధంగా కృషి చేశారు. దర్యాప్తు అధికారులైన సి.ఐ నాగార్జునరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జాన్సన్ లను మరియు ఏపీపీ శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుల్ రమణ లను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రాలు సమిష్టిగా పని చేయండి

**చిత్తూరు - సూర్య వాస్తవం:** క్షేత్రస్థాయిలో అంగన్వాడీ వర్కర్,ఆశా, ఏఎన్ఎం లు సమిష్టిగా పని పనిచేయాలని తద్వారా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతోపాటు సకాలంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సిడిపిఓ లను, సూపర్వైజర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంబంధించిన అంశాలపై సిడిపిఓలు సూపర్వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖలు క్షేత్ర స్థాయిలో సమన్వయం తో పని చేయడం ద్వారా గర్భవతుల ఆరోగ్య సంరక్షణ తో పాటు మాతా శిశు మరణాల నివారణ సులభతరమవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో స్థానికంగా ఉండే అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వారి పరిధిలో గల గర్భిణీలు, బాలింతల ఆరోగ్య స్థితి గతులపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అవసరమైన వైద్య సేవలతో పాటు పోషకాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. హైరిస్క్ గర్భవతుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారికి సంబంధించిన పూర్తి ఆరోగ్య వివరాలను ఏఎన్ఎం, అంగన్వాడి వర్కర్, అంగన్వాడి సూపర్వైజర్లు రికార్డులను పక్కాగా నిర్వహించాలని,హైరిస్క్ ప్రెగ్నెన్సీ రావడానికి గల కారణాలను వారికి అందించే పూర్తి వైద్య సేవలకు సంబంధించిన సమగ్ర వివరాలనుపొందపరచాలన్నారు.



హైరిస్క్ గర్భవతుల డెలివరీ సమయం తో పాటు అనంతరం కూడా వారికి అందించే వైద్య సేవలలో పూర్తి సహాయ సహకారాలు అందివ్వాలన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార పంపిణీ ని మాత్రమే పర్యవేక్షణ చేయకుండా ఆయా కేంద్రాల పరిధిలో గల గర్భవతులు వివరాలు వారి ఆరోగ్య స్థితిగతులు సంబంధితఅంశాలపైరికార్డులను పరిశీలించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ... పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూడాలని, బరువు తక్కువ గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికందించే ఆహార విషయమై వారి తల్లి దండ్రులకు తెలియ జేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విస్తృతంగా వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని దీనితోపాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా చిన్నారులు,మహిళల సంక్షేమం కోసం చర్యలు చేపడుతోందని ప్రభుత్వం అందించే సేవలను ప్రజలకు చేరువయ్యేలా పని చేయాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎం లు ఆశా లు ఒక బృందంగా వారి పరిధిలో గల తల్లి దండ్రులకు, ఆడ పిల్లలకు టీనేజ్ ప్రెగ్నెన్సీ ల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని, దీనితో పాటు బాల్య వివాహాలు వల్ల తలెత్తే సమస్యలను తెలియజేసి ఇవి జరగకుండా కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీలకు సంబంధించి కరపత్రాలను ముద్రించి అవగాహన నిమిత్తం తల్లిదండ్రులకు అందజేయాలన్నారు. మండల, గ్రామస్థాయిలో జరిగే సమావేశాలలో ఈ అంశాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. ప్రతి పీహెచ్ సి పరిధిలో ఐసిడిఎస్ వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ సమావేశం ఖచ్చితంగా నిర్వహించాలని తద్వారా సమస్యలను పరిష్కరించు కొనేందుకు అవకాశం ఉంటుందన్నారు.. ఈ దిశగా పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టుల ద్వారా 2420 మెయిన్, మినీ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు 55,575 మంది చిన్నారులకు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు 35799 మంది పిల్లలకు 11,282 మంది గర్భవతులకు పౌష్టికాహారం అందించడం జరుగుతున్నదని స్త్రీ సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, డిఎం హెచ్ఓ డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి హైమావతి సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పాఠ్యాంశంగా వీరబ్రహ్మం సంఘ సంస్కరణ

**మైదుకూరు - సూర్య వాస్తవం:** నేను పరిశోధన చేసి వెలువరించిన శ్రీ వీరబ్రహ్మేంద్రుని తాత్విక దార్శనికత అనే గ్రంథం నుండి వీరబ్రహ్మేంద్రస్వామి జీవితం - సంఘసంస్కరణ అనే అంశాన్ని శ్రీహరి డిగ్రీ కళాశాల విద్యార్థులకు పాఠ్యాంశంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వీరబ్రహ్మేంద్ర స్వామి పై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చేటందుకు శ్రీహరి డిగ్రీ కళాశాల వారు ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 17వ శతాబ్దంలో బ్రహ్మంగారు చేసిన సంఘసంస్కరణ ప్రశంసనీయమని,ఈరోజు పదను, పసగల ప్రతి ఉద్యమానికి ఎప్పుడో 17వ శతాబ్దంలోనే వీరబ్రహ్మేంద్రస్వామి వారు స్వీకారం చుట్టారని, ఆ కాలంలోనే ఆయన స్త్రీ సమాన ప్రతిపత్తి కోసం కృషి చేశారని, గరిమిరెడ్డి అచ్చమ్మ గారిని మొదటి శిష్యురాలిగా చేర్చుకున్నారని, సర్వ కుల,సర్వమత సమానత్వానికి పాటుపడ్డారని, దూదేకుల సిద్దయ్యను, దళితుడైన కక్కయ్యను శిష్యులుగా చేర్చుకోవడం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. బ్రహ్మంగారు బాల్య



వివాహాలను ఖండించారని, మాతృ పూజకు మించిన దైవం లేదన్నారని, అస్పృశ్యత నివారణకు కృషి చేశారని, జంతు బలులను నిషేధించారని, గురువు ప్రాధాన్యతను నొక్కి చెప్పారని, మూఢ విశ్వాసాలను ఖండించారని తెలిపారు. వీర గురుడు మానవ మనుగడకు ఉపయోగపడే ఎన్నో నైతిక విలువలను బోధించారని, నవ సమాజ నిర్మాణానికి కృషి చేశారని, స్వామి వారు చెప్పిన కాలజ్ఞానం చాలా ప్రసిద్ధమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు జయప్రకాశ్ రెడ్డి, తెలుగు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలాల్లో ఉన్నందునే

# పెద్దమ్మ గుడి రూములు తొలగించాం

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మున్సిపల్ స్థలాల్లో వున్నందునే పెద్దమ్మ గుడి రూములు తొలగించామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రొద్దుటూరు తాత్కాలిక కూరగాయల మార్కెట్ సమీపంలోని పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన రూములు కోర్టు ఆదేశాల మేరకే తొలగించామన్నారు. ఈ రూములు తొలగించాలని గత కమిషనర్ నోటీసులు జారీ చేయగా, ఆ ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ అనే వ్యక్తి హైకోర్టు ను ఆశ్రయించగా, కోర్టు మున్సిపాలిటీ



ఇచ్చిన నోటీసుకు ఆయనే వివరణ ఇవ్వాలని ఆదేశించిందన్నారు. వివరణ ఇవ్వని పక్షంలో 8 వారాల లోగా తొలగించాలని ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సుధాకర్ అనే వ్యక్తి తమకు పెద్దమ్మ గుడి ముందు వున్న ప్రాంతం మున్సిపాలిటీ దని తెలియదని, జూటూరు కళాక్షేత్రం వారిదని భావించి వారి అనుమతితో రూములు గత 14 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశామని వివరించారు. తాము పెద్దమ్మ గుడిని వదిలేసి రూములు తొలగించామని తెలిపారు.

# స్నేహితుడిని కత్తితో నరికి హత్యాయత్నం

**మదనపల్లె క్రైమ్ - సూర్యా వాస్తవం:** కూలి పనులకు తనతో పాటు వెంట తీసుకు వెళ్లడం లేదన్న కోపంతో ఓ వ్యక్తి స్నేహితుని కొడవలితో నరికి చంపడానికి ప్రయత్నించిన ఘటన బీ కొత్తకోట మండలంలో బుధవారం రాత్రి కలకలం రేపింది. మండలంలోని గట్టు ఎస్సీ కాలనీకి చెందిన తరిగోటి చిన్న వీరయ్య కుమారుడు టి సీతప్ప(60), గట్టు గ్రామానికి చెందిన చీరల గోపాలు మంచి స్నేహితులు. ఇద్దరూ కలిసి ప్రతి రోజు స్థానికంగా ఉన్న వ్యవసాయ పొలాల్లో కూలి పనులు చేయడానికి రైతుల చెంతకు వెళ్లేవారు. అయితే గత కొంతకాలంగా గోపాలు మద్యంకు అలవాటు పడి సీతప్పతో కలసి కూలి పనులకు వెళ్ళలేక పోతున్నాడు. బుధవారం రాత్రి పొరుగు గ్రామానికి చెందిన బంధువులు ఇంట్లో జరుగుతున్న కర్మకాండ కు హాజరయ్యేందుకు సీతప్ప వెళు తుండగా దారిలో గోపాలు కనిపించాడు. ఇక్కడ ఏం చేస్తున్నావని సీతప్ప స్నేహితున్ని నిలదీయగా, తనను కూలి పనులకు ఎందుకు తీసుకెళ్లడం లేదంటూ కొడవలితో



స్నేహితుడు సీతప్ప మెడపై నరికి హత్యా యత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని స్థానికులు గుర్తించి వెంటనే 108లో చికిత్సల నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బి కొత్తకోట సీఐ రాజారెడ్డి తెలిపారు.

## మాజీ సైనికులకు కార్యాలయం ఏర్పాటు చేయాలి




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరులో మాజీ సైనికులకు కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికుల సంఘం ప్రెసిడెంట్ నేట్ల బాలవీరా రెడ్డి కోరారు. స్థానిక ఎన్జీవో హోమ్ లో బుధవారం సైనిక సంఘం ప్రొద్దుటూరు డివిజను మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగుకు కడప సైనిక వెల్ ఫేర్ ఆఫీసర్ రఘురామయ్య, మరియు వారి ఆఫీసు సిబ్బంది రాజా, సైనిక వెల్ఫేర్ ఆఫీసు విజయవాడ వారి సిబ్బంది, ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ వి. వెంకట రెడ్డి విచ్చేశారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ నేట్ల బాలవీరా రెడ్డి మాట్లడుతూ ప్రొద్దుటూరులో సైనిక సంఘానికి ఒక ఆఫీసు, సైనిక సర్కిల్ నిర్మణాము, మాజీ సైనికులకు ఇంటి స్తలాలు ఇప్పించుటకు సహకరించాలని కోరారు. దానికి డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు, వీర నారీమణులు వారి వారి సమస్యలు విన్నవించగా డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై కళాజాత



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ప్రొద్దుటూరు మెయిన్ బ్రాంచి ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలో బుధవారం బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి పథకాల గురించి రుణాల గురించి ప్రధానమంత్రి పెట్టినటువంటి ఇన్సూరెన్స్ పథకాల గురించి పిఎంఎస్ బివై, పిఎంజెజెబివై, పిఎంఏపివై, లోన్స్ గురించి డిజిటల్ లావాదేవుల గురించి విఎంఆర్ రూరల్ అవేర్నెస్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు మాటల ద్వారా ,పాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా, గ్రామ ప్రజలకు చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ దినేష్ రెడ్డి, శివ, సందీప్, బ్యాంక్ సిబ్బంది, విఎంఆర్ రూరల్ ఫోక్ ఆర్ట్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వెంకటేష్ (మెజీషియన్), మహేష్(డప్పు), గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామికి తెప్పోత్సవం

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక పెన్నా నదీ తీరాన వున్న రామేశ్వరం శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామికి జరుగుతున్న కార్తీక మహోత్సవాలలో భాగంగా బుధవారం చిలుక ద్వాదశి సందర్భంగా తెప్పోత్సవం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ, పంచామృత అభిషేకాలు, సాయంత్రం ఆర్టీపిపి రోడ్డు లోని పెన్నా నదీ తీరంలో తెప్పోత్సవంలో భాగంగా స్వామి, అమ్మవార్లను ఉత్సవ మండపములో వేంచేసింపచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, రామేశ్వరం



పురవీధుల్లో మంగళ వాయిద్యాలు, శివనామ సంకీర్తనలు పాడుతూ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమములు ధర్మకర్తల మండలి ఛైర్మన్ మార్తల రాజారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ప్రజలు పాల్గొన్నారు.

## బొమ్మిశెట్టి మోహన్‌కు ఘన సన్మానం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** బొమ్మిశెట్టి కి ఘన సన్మానం కలియుగ బ్రహ్మ, కాలజ్ఞాన బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 416 వ జయంతి సందర్భంగా బ్రహ్మంగారిమఠం పీఠాధిపతులు కీర్తిశేషులు వెంకటేశ్వర స్వామి ప్రథమ , నాల్గో కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వామి మైదుకూరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి వారసులు మాట్లాడుతూ బొమ్మిశెట్టి సుమారు 20 ఏళ్లుగా ఉన్నత జర్నలిస్టుగా రాణిస్తున్నారు. బ్రహ్మంగారి గురించి అనేక వార్తా కథనాలు అద్భుతంగా ఇచ్చారని వారు గుర్తు చేశారు. తన వార్త కథనాల ద్వారా స్వామివారికి విశేష ప్రచారం కల్పించి రోజురోజుకు భక్తుల సంఖ్య పెంచేందుకు బొమ్మిశెట్టి తోడ్పడారని తెలిపారు.

## ఘనంగా జరిగిన గంథం

**కడప - సూర్య వాస్తవం:** నగరంలో అలీ మురద్ సాహెబ్ దర్గా 136వ గంధం ముతవల్లి తాహిరుల్లా ఖాద్రి ఇంటి నుంచి బయలుదేరి దర్గాచేరింది, అక్కడ ఫాతిహా ఖాని చేసి పూల



చాదర్ సమర్పించి గంధం ఎక్కించారు ఆ తర్వాత ముతావాలి తాహిరుల్లా ఖాద్రి శ్రీజాచదివారు సలాం అయింది. ఆ తర్వాత నజరుల్లాహ్ బాషా ఖాద్రి సమాధి దగ్గర వెల్లి అక్కడ గూడా పూలచ్చదర్ సమర్పించారు. ఈ గంధం కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ వసీపీరా, మౌలానా జుబేర్ ఖాద్రి, అన్వర్ హాది, షబ్బర్,యూసుఫ్, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా సురేంద్రబాబు



**ఐరాల – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, అగరంపల్లిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బి.సురేంద్రబాబు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికై విజయవాడలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గత 15 సంవత్సరము లుగా ఉపాధ్యాయునిగా తన వంతు కృషి చేసి విద్యార్థులకు ఎనలేని సేవలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ని అందజేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనతో పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సురేంద్ర బాబును అభినందించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకు మరింత బాధ్యతగా ఉపాధ్యాయ వృత్తిలో పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతగా ఉండి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయిలో ఉండేలా వారిని తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. చంద్రశేఖర్ నాయుడు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బి. సురేంద్రబాబును ఎం. సోమశేఖర్ నాయుడు, ఎస్. మహమ్మద్ హసీమ, టి.శాంత దేవి, టి. విజయలక్ష్మి, పి.గీత, ఏ. వాణి, ఆర్. మాధవరెడ్డి, సి.రాజీవ్ గాంధీ, సి.నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే వాహనాల తనిఖీలు



**చిత్తూరు – సూర్య వాస్తవం:** నేరాల నియంత్రణకే వాహనాల తనిఖీలు చేస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు తెలిపారు. బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. నెంబర్ ప్లేట్ లేని 20 మంది వాహన చోదకులకు జరిమానా విధించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశానుసారం వాహనాల దొంగతనం, చైన్ స్నాచింగ్, ఇతర అనుమానిత నేరాలకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నిందితులు వాడుతున్న నేపథ్యంలో, నెంబర్ ప్లేట్ లేని వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. తప్పనిసరిగా వాహనదారులు సరైన పత్రాలను నెంబర్ ప్లేట్లను కలిగి ఉండడంతో పాటు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శ్రీదేవి





**చిత్తూరు – సూర్య వాస్తవం:** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో తన బాధ్యతలు మరింతగా పెరిగిందని చిత్తూరు గిరింపేట కృష్ణవేణి జూనియర్ బాలికల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కళాశాల అధ్యాపక బృందం ఆమెకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏటా కళాశాలలో ఉత్తమ ఫలితాల సాధన తో పాటు, అన్ని రకాలైన సేవా కార్యక్రమాల్లో కళాశాల ముందంజలో ఉందన్నారు. తను పేద విద్యార్థులకు కళాశాలకు చేసిన కృషిని గుర్తించి ప్రభుత్వం ఉత్తమ రాష్ట్ర స్థాయి అవార్డు అందించడం హర్షనీయమన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తామన్నారు.

## చింటూపై ఉన్న జీవిత ఖైదు శిక్ష కొట్టివేత



**చిత్తూరు – సూర్య వాస్తవం:** చిత్తూరు కట్టమంచి వద్ద మాజీ శాసనసభ్యులు పై 2007 డిసెంబర్, 31న బాంబ్ బ్లాస్ట్ జరిగిన విషయం తెలిసింది. అందులో ముద్దాయిగా రామ చంద్రశేఖర్ అలియాస్ చింటూ ను పరిగణిస్తూ హత్య కేసులో ఎస్.సి.నెంబర్. 330/2010, చిత్తూరు జిల్లా 9వ అదనపు జిల్లా మరియు సెక్షన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. వేసిన శిక్షణను హైకోర్టులో డివిజన్ బెంచ్ లో సి.ఆర్.ఎల్. ఏ. నెంబర్ 1094/2018 అప్పీలు చేస్తూ చింటూ న్యాయవాది తన వాదనలను హైకోర్టుకు వినిపించారు. వాదనలు విన్న హైకోర్టు చింటూ పై ఉన్న జీవిత ఖైదు శిక్షను కొట్టివేసింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా ఫ్రెషర్స్ డే




**కుప్పం – సూర్య వాస్తవం:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో అతి ముఖ్య ఘట్టం డిగ్రీని మూడు సంవత్సరాల కాలం సద్వినియోగం చేసుకున్న ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలియజేశారు. ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం ఉంటుందని విద్యార్థులు రాబోయే తరాల వారికి ఆదర్శంగా నిలిచేలా తన ప్రవర్తన ఉండాలని, తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టేలా ఎదుగుతారని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు సంఘవిద్రోహక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత పాటించాలని, స్త్రీల పట్ల గౌరవంగా మెలగాలని, అధ్యాపకులు చెప్పిన విషయాన్ని ఎప్పటికప్పుడు మదింపు వేసుకుంటూ జీవితంలో ఎదగాలని తెలిపారు. అదేవిధంగా మరొక విశిష్ట అతిథి మిస్ యూనివర్స్ ఆంధ్ర ప్రదేశ్ కుమారి చందన జయరాం మాట్లాడుతూ కుటుంబ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు స్త్రీలు అభివృద్ధి చెందడం ఎంతో ముఖ్యమని స్త్రీలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఎల్ బి ప్రదీప్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డా సి రాజ్యలక్ష్మి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా ఏ చంద్రబాబు అధ్యాపకులు విద్యార్థులు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలపై తహశీల్దార్లు స్పందించి న్యాయం చేయండి

### - జిల్లా కలెక్టర్





**చిత్తూరు – సూర్య వాస్తవం:** రెవెన్యూ అంశాలపై తహశీల్దార్‌లు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో చిత్తూరు, నగరి డివిజన్‌లకు సంబంధించిన ఆర్డిఓ లు, తహశీల్దార్లతో రెవెన్యూ సంబంధిత అంశాల పై జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కీలకమైనదని ప్రజలు ఎంతో నమ్మకంతో రెవెన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం వచ్చే బాధితులకు సమస్యను బట్టి అప్పటికప్పుడే పరిష్కరించే అంశాల పై చొరవ చూపాలని, భూ వివాదాలకు సంబంధించి ఇరు పార్టీలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రెవెన్యూ శాఖ లో సిబ్బంది కొరత ఉన్నదని, దీనిని అధిగమించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపు వెబ్ ల్యాండ్ కరక్షన్ లు, మ్యూటేషన్ ల సమస్యల నిమిత్తం అందే దరఖాస్తులను రికార్డుల ఆధారంగా క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం పరిష్కరించాలనన్నారు. రెవెన్యూ రికార్డులను సురక్షితమైన ప్రాంతం లో భద్రపరచాలని సూచించారు. ప్రభుత్వ భూములను కాపాడడంతో పాటు ప్రజలకు రెవెన్యూ శాఖ పై విశ్వాసం పెరిగేలా పని తీరు ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు రైతులకు అవసరమైన పత్రాలను వెంటనే అందించేలా కృషి చేయాలన్నారు. రీసర్వే పై అందే దరఖాస్తులను పరిష్కరించేందుకు మరియు పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ షెడ్యూల్ మేరకు అర్జీదారులతో ప్రతి శనివారం హియరింగ్ లు నిర్వహించి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా అందిన సమస్యలను విభజించుకుని సంబంధిత వి ఆర్ ఓ తో క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దారి సమస్యలు, శ్మశాన వాటిక ల ఆక్రమణలు, వివిధ ప్రభుత్వ సంబంధిత శాఖల ఆధీనం లో ఉన్న ఆస్తుల పరిరక్షణలో రెవెన్యూ శాఖ కీలకమని, ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీరాజ్, విద్యా, వైద్య, ఇరిగేషన్, దేవాదాయ శాఖ, పంచాయతీ, మార్కెటింగ్ సంబంధిత శాఖల అధీనంలో ఉన్న భవనాలు, భూములు ఆక్రమణలకు గురైనప్పుడు రెవెన్యూ శాఖతో సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుని వీటి తొలగింపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. కోర్టు కేసులలో నిర్ణీత గడువులోపు కౌంటర్ లను దాఖలు చేయాలని, చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ఇందుకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేసుకుని ముందస్తుగా దాఖలు చేసేలా పని చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని నిర్వహిస్తున్నదని, జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు అందించిన సమస్యల పరిష్కారానికి సంబంధిత తహశీల్దార్‌లు, అర్జీదారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విఆర్ఏ లు, విఆర్ఓ లకు వారి విధులకు సంబంధించి డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు, తద్వారా వారి పని తీరును మెరుగు పరచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, చిత్తూరు, నగరి ఆర్డిఓలు శ్రీనివాసులు, భవానీ శంకరి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, సర్వే శాఖ ఏడి జయరాజ్, సంబంధిత తహశీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి దేవస్థాన భూముల లీజుకు వేలం



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, బంగారుపాళ్యం మండలం మొగిలి దేవస్థానం పరిధిలో గల 41 ఎకరముల భూమిని బుధవారం ఉదయం 10:30 గంటలకు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్, ఈవో మునిరాజులు ఆధ్వర్యంలో వేలం దారులను పిలిపించి భూములను వేలం వేయడం జరిగింది. వేలంపాటలో సుమారు 50 మంది వరకు పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరూ వేలం పాటలో పాల్గొన్న వారు 3000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాట పాడారు. వేలం భూమిలో వేలంపాట పాడని వారికి తిరిగి వారు కట్టిన 3 వేల రూపాయలను దేవస్థాన యాజమాన్యం వాపసు ఇవ్వడం జరిగింది. ఈ వేలం భూమిలో ఊటు వంక దగ్గర ఉన్న మూడు ఎకరాల భూమి లీజునందు సుకుమార్ నాయుడు 45 వేలకు అధికంగా పాడి లీజు దక్కించుకున్నారు. అదేవిధంగా మొగిలి దేవాలయానికి సంబంధించిన పది ఎకరముల భూమిని గతంలో 21,000 కి పాడగా, మొగిలికి చెందిన గిరిధర్ నాయుడు 30 వేలకు పాడి వేలం పాటలో 10 ఎకరముల భూమిని మూడు సంవత్సరములకు లీజుకు దక్కించుకున్నారు. మొగిలి దేవాలయానికి ఆదాయంగా 1,29,700 వేల రూపాయలు రావడంతో మొగిలి కొండపై ఉన్న పార్వతమ్మ గుడిని అభివృద్ధి చేయాలని మొగిలి దేవాలయం వారు స్థానికులు నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో మొగిలి దేవస్థానం ఆలయ ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్, ఈవో మునిరాజులు, ఇన్చార్జి కుమార్, సిబ్బంది మధు బాలాజీ, స్థానిక నేతలు వేలంపాటలో పాల్గొన్న వేలంపాట దారులు మంజునాథ్, బాబు నాయుడు, గిరిధర్ నాయుడు, సుకుమార్, ధనుంజయ నాయుడు, గోపి సుబ్రహ్మణ్యం గిరి, శ్రావణ్, మొగిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసనలకు సిద్ధంకండి



**చిత్తూరు – సూర్య వాస్తవం:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా నియోజకవర్గాల కార్యదర్శులు, పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం పార్టీ సీనియర్ నాయకులు కే.మని, విజయ కుమార్, అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ అధికారం లోఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు 02 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 03 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి, నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆమె మేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా తల దాచుకోవడానికి ఇండ్లు లేకుండా నిరుపేదలు బాడుగ ఇంటిలో కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్నప్పటికీ రాజకీయాల కారణంగా మంజూరు చేయకపోవడంతో నిరుపేదలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా టిడ్కో గృహాలకు డిపాజిట్లు చెల్లించిన టీడ్కో లబ్ధిదారులకు టిడ్కో గృహాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రభుత్వం పెంచుతున్న విద్యుత్ చార్జీలను సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం లేకుండా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నగిరి పట్టణ కార్యదర్శి వి.వేలన్, పుంగునూరు పట్టణ కార్యదర్శి కె .రామమూర్తి, పలమనేరు, రామమూర్తి, పూతలపట్టు కే. విజయ్ గౌరి, చిత్తూరు దాసరి చంద్ర, ఏ .జమీలాభి, కే రమాదేవి, బి కుమారి, ఏ.కవిత, వి కోమల వి.దామోదరం, టి సి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై వైకాపా నాయకులు చేసిన విమర్శలు అర్థరహితం



**చిత్తూరు – సూర్య వాస్తవం:** రాష్ట్ర బడ్జెట్పై వైకాపా నాయకులు చేసిన విమర్శలు అర్థరాహితమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకీల సురేంద్ర కుమార్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయం నుండి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన బడ్జెట్ ఆమోదయోగ్యమైనది అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. కానీ అసెంబ్లీకి వెళ్లే తీరికలేని వైకాపా ఎమ్మెల్యేలు బడ్జెట్పై దుష్ప్రచారం చేయడం సబబు కాదన్నారు.

# ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించుకోండి

**- ఈ నెల 14 నుంచి ఇంటివద్దే క్యాన్సర్ నిర్ధారణా పరీక్షలు**

**చిత్తూరు – సూర్య వాస్తవం:** 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించు కోవాలని, ఈ నెల 14 నుంచి ఇంటివద్దే క్యాన్సర్ నిర్ధారణా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోనిసమావేశపు మందిరం నందు అందరికీ క్యాన్సర్ పరీక్షలకు సంబందించిన గోడ పత్రికలను, బ్యానర్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో 18 సంవత్సరాలు నిండిన ప్రజలందరికీ క్యాన్సర్ పరీక్షలు




ఉచితంగా చేయడం జరుగుతుందని క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యమన్నారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ ను సులభంగా తరిమి కొట్ట వచ్చునన్నారు. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఎటువంటి సందేహాలు లేకుండా ఆలస్యం చేయకుండా పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ నెల 14 తేదీ నుంచి అసంక్రమణ వ్యాదుల నిర్ధారణ పరీక్షల నిర్వహణ ప్రారంభం అవుతుందని, సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు రోజుకి ఐదు ఇండ్లు మాత్రమే స్క్రీనింగ్ ను చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభావతీ దేవి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి హైమావతి,సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# 2029లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి.కేశవరాజు**

**చిత్తూరు – సూర్య వాస్తవం:** దేశంలో గంజాయి సరఫరా రోజురోజుకీ పెరుగుతోందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామారావు ఆరోపించారు. బుధవారం చిత్తూరు నగరంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మోదీ పాలనలో విచ్చలవిడిగా గంజా, మద్యం సరఫరాలు పెరుగుతోందని, దీనిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. యువత మత్తుకు బానిసై జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు రాష్ట్రంలో ప్రకటించిన సూపర్ సిక్స్ అమలకు నోచుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతా మన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు నుండి యూత్ కాంగ్రెస్ బలోపేతం చేస్తూ 2029లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్




అధ్యక్షుడు రామారావు. డి.సి.సి. అధ్యక్షులు పోటు భాస్కర్, స్పోక్ పర్సన్ శివ శంకర్, జి.డి. నెల్లూరు కో– ఆర్డినేటర్ బాబు, సీనియర్ నాయకులు పరదేశి చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కిరాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన కార్యక్రమం ప్రజా దర్బార్

**- రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి – సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అద్భుతమైన కార్యక్రమం ప్రజా దర్బార్ అని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి లోని తన క్యాంపు కార్యాలయానికి ఈ వివిధ ప్రాంతాల నుంచి వినుతులతో వచ్చిన వారి సమస్యలను తెలుసుకొని ప్రజా దర్బార్లో ఆయన బుధవారం వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా గ్రామ సమస్యలపైన అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలి. మండల స్థాయి ఉద్యోగులు ప్రజలకు జవాబు దారుతనంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ ఉద్యో గులు గ్రామాల్లో రైతులకు వ్యవ సాయంపై అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండూ ప్రజలకు ఎంతో



అవసరమన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి గౌరవంగా శాలువా కప్పి సత్కరించారు.

# చిన్నారులకు భగవద్గీత పోటీలు

**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** గోపాల్ – ఇ – స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారులకు భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోపాల్ ఇ స్కూల్ ఆధ్వర్యంలో 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామని, రిజిస్ట్రేషన్ కోసం 8520027510, 6303474393 నెంబర్లను సంప్రదించి ఈ నెల 21వ తేదీ



లోపు చేసుకోవాలని, డిసెంబర్ 1న తొలి టెస్ట్ నిర్వహించి, 15 శ్లోకాలు చదివిన విద్యార్థులను రెండవ రౌండ్ కు ఎంపిక చేస్తామని, రెండవ పోటీ డిసెంబర్ 8న 30 శ్లోకాలు భావాలతో చెప్పాలని వివరించారు. ఇరువురికి సమానమైన మార్కులు వస్తే లక్కీ డ్రా వుంటుందని తెలిపారు. గెలుపొందిన వారికి 10,000, 5,000, 2,500 ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి గా అందిస్తామని, 1000 ముగ్గురికి కన్సొలేషన్ బహుమతి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు షబరీస్, రామ్మోహన్, రాధా పాద ప్రభు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం:** లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఆడ శిశువులను గర్భంలోనే తుడిచి వేయడం చట్టరీత్యా నేరమని పత్తికొండ ఆర్డిఓ డాక్టర్ భరత్ నాయక్ అన్నారు. బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి సబ్ డిస్టిక్ లెవెల్ కమిటీ సమావేశం ఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్డిఓ మాట్లాడుతూ ఆడ శిశువులను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. కొత్త స్కానింగ్ కేంద్రాలు, కొత్త రిజిస్ట్రేషన్లు రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్న వాటిని ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీల రిపోర్టులను పిసిపిఎన్డిటి జిల్లా స్థాయి కమిటీకి



సమర్పించి ఆమోదం పొందాలన్నారు. జూనియర్ కళాశాలలు, హై స్కూల్ పాఠశాలలో ఆడపిల్లల ప్రాముఖ్యతపై అవగాహన పెంచాలని అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ గురించి ఎవరికి మాటల ద్వారా గాని, సైగల రూపంలో గానీ, చేతుల రూపంలో గానీ చెప్పకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిపిఎన్డిటి జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ కల్పన, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, సిఐ జయన్న, డిస్టిక్ పిసిపి ఎన్ డి టి మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత, డిస్ట్రిక్ట్ డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, పత్తికొండ ఎన్జీవో రామ్మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా పాల్గొన్నారు.

## పెద్ద దర్గా ఎగ్జిబిషన్ గ్రౌండ్ సందర్శించిన కడప ఆర్డీవో



**కడప – సూర్య వాస్తవం:** కడప పెద్ద దర్గా దగ్గర ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సందర్శించి అక్కడ ఉన్న పెద్ద దర్గా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. 16 17 18 వస్తున్న నేపథ్యంలో మరియు రెవెన్యూ కి సంబంధించిన అధికారులతో కూడా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప తాసిల్దార్, టూ టౌన్ సిఐ నాగార్జున ఎస్సై హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సారైటిలో సోషల్ మీడియా ఎఫెక్ట్స్ ఆన్ యూత్ పై గ్రూప్ డిస్కషన్



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మేనేజ్మెంట్ క్లబ్ వారి అధ్వర్యంలో సోషల్ మీడియా ఎఫెక్ట్స్ ఆన్ యూత్ అనే అంశంపై ఎంబిఏ విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ నిర్వహించారని ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఎంబిఏ హెచ్ఓడి షబనాబీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నవాజ్ లు గ్రూప్ డిస్కషన్ వలన కమ్యూనికేషన్ స్కిల్స్, నెట్ వర్క్, నాలెడ్జ్ షేర్ జరిగి భవిష్యత్తులో విద్యార్థులకు ప్రయోజనకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యేలను తొలగించండి

**మదనపల్లె క్రైమ్ – సూర్యా వాస్తవం:** అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను తొలగించి వెంటనే ఎన్నికలు జరిపించాలని మదనపల్లెకు చెందిన జనసేన నేత మైఫోర్స్ మహేశ్ డిమాండ్ చేశారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఏవోకు వినతిపత్రం అందజేశారు. మహేశ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న వారిని చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. ద

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు రాఘవేంద్ర రెడ్డి



**డోన్ -సూర్య వాస్తవం:** డోన్ పట్టణ ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మర్రి వెంకటరమణ పిలుపుమేరకు కూతురి ఎంగేజ్మెంట్ , కర్నూలు నగర మౌర్య ఇన్ హొటల్లో జరిగిన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి, ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సారా తయారీదారులపై పి.డి యాక్ట్

**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం:** పత్తికొండ మండలంలోని గుడిసె తాండ పరిసర ప్రాంతంలో పత్తికొండ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర రావు ఆధ్వర్యంలో ఎస్సై సాయి ప్రవీణ్ సిబ్బందితో గుడిసె తాండ పరిసర ప్రాంతాల్లో బుధవారం ఆకస్మిక సారాదాడులు నిర్వహించారు. నాటు సారా కు వినియోగించే 520 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు నాటు సారా తయారీదారులను దూరంగా ఉండాలన్నారు. అలాగే తయారు చేసినట్లయితే దొరికిన యెడల పీ.డీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు.



## మంత్రి సత్యకుమారుడిని కలిసిన బీసీ సంక్షేమ రాష్ట్ర నాయకులు



**డోన్-సూర్య వాస్తవం:** మన జాతీయ అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య నాగేశ్వరావు యాదవ్ ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిదా రవిచంద్ర ,, టిడిపి సీనియర్ నాయకులు టీడీ జనార్దన్ మాజీ ఐఏఎస్ కృష్ణయ్య మంత్రి సత్యకుమార్ జంగ టిటిడి బోర్డు మెంబెర్ కృష్ణ మూర్తి , టూరిజం చైర్మన్ నూకాసాని బాలాజీ , ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ విజయవాడ నగర అధ్యక్షులు కన్నిశెట్టి లక్ష్మణ్ రావు జాతీయ ఉపాధ్యక్షులు వర ప్రసాద్ హై కోర్ట్ లాయర్ శివరామ్ . అనేకమంది మహిళా నాయకులు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతు ముందుగా అధ్యక్షులుగా బాధ్యత ఇచ్చిన కృష్ణయ్య కి ధన్యవాదములు తెలిపేరు రాజ్యంధికారం లో వాట వచ్చే వరకు అలుపెరుగనిపోరాటం చేస్తాను అని తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ బిసిల జీవితల్లో వెలుగులు వచ్చే వరకు కృషి చేస్తాను అని ఆంధ్రప్రదేశ్ బిసిలకు నాగేశ్వరావు యాదవ్ హామీ ఇచ్చారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్- సూర్య వాస్తవం :** కర్నూలు పట్టణంలో తాజ్ కన్వెన్షన్ నందు ఆకుతోట రామకృష్ణ వారి పిలుపు మేరకు కుమారుడు వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టిడిపి కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శారదను తక్షణమే సస్పెండ్ చేయాలి




**కర్నూలు-సూర్య వాస్తవం:** బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు లోని స్థానిక కలెక్టరు కార్యాలయం ముందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి మరియు సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాదాసు నాగరాజు సమాచార హక్కు చట్టం అధ్యక్షులు జయన్నలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు భారతమ్మ,కటికె భాను,హుస్సేన్ బి, ఆకుతోట పద్మావతి, ఎలిశమ్మ,ఈరమ్మ దస్తగిరమ్మ, ఖాసింబీ, అమీనాబీ, షేకూన్ బీ, లక్ష్మీశ్వరి, రత్న, జానకి, రాధమ్మ,ఈరమ్మ, రంగమ్మ, సుశీల, మరియమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు

## ఇసుక డిపోల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం



**నంద్యాల-సూర్య వాస్తవం:** జిల్లాలోని ఆత్మకూరు, డోన్ నియోజకవర్గాలలో ఇసుక రీచ్ లు లేనందున ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న తరహా వినియోగదారుల కోసం ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఇసుక డిపోలు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆత్మకూరు నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను ఇసుక రూ.884/-లు, డోన్ నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను రూ.744/- చొప్పున ధర నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. సదరు దరఖాస్తు చేసుకునే ప్రైవేట్ వ్యక్తులకు గనుల శాఖ మినరల్ డీలర్ లైసెన్సు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు మాత్రమే ఇసుక సరఫరా చేయాల్సి వుంటుందన్నారు.. నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునేవారు స్వంతభూమి, రవాణా వాహన వివరాలు కలిగిన పత్రాలతో ఈనెల 19వ తేదీలోగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం సమీపంలో ఉన్న క్రాంతి నగర్ లోని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ నిర్మాణ్‌లో సహకార సంఘాల పాత్ర

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల-సూర్య వాస్తవం:** వికసిత్ భారత నిర్మాణ్ లో భాగంగా జిల్లాలో 71 వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకార శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఛాంబర్ లో అఖిలభారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి జనార్దన్ రెడ్డి, ఇతర సహకార శాఖ అధికారులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మెరుగైన వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా వివిధ రంగాలలో సహకార రంగాల అభివృద్ధి, సంఘాల విజయ గాధలను తెలియపరిచే లక్ష్యంతో సహకార వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 తేది వరకు నిర్వహిస్తూ విజయవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించుకొని భవిష్యత్తుకు కావలసిన ప్రణాళికలను తయారుచేసి అమలు పరచడం, సహకార వ్యవస్థలో జరిగే మార్పులను, నూతన చట్టాలను సభ్యులకు తెలియజేస్తూ ప్రజలలో సహకార, ఉద్యమం పట్ల నమ్మకాన్ని, ఆసక్తిని కలగజేయడం సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ నెల 14 వ తేది సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం, 15వ తేదీ సహకార రంగం నందు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన...16వ తేదీ వ్యవస్థాపక, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర...17వ తేదీ సహకార సంస్థలను వ్యాపార అభివృద్ధి స్థలంగా మార్చడం, 18వ తేదీ సహకార సంఘాల మధ్య సహకారం పెంపొందించడం, 19వ తేదీ మహిళ, యువత, బలహీన వర్గాల సహకార రంగం... 20వ తేదీ సుస్థిర అభివృద్ధి సాధించుటకు మరియు ప్రపంచ ఆవిష్కరణ దిశగా తీసుకువెళ్లడంలో సహకార సంఘాల పాత్ర... తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**నంద్యాల-సూర్య వాస్తవం:** పాణ్యం మండలంలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ప్రసవాల వివరాలను మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు ప్రసవాల రిజిస్టరు, మందుల స్టాక్ వివరాలు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించి ఆసుపత్రి పనితీరు సక్రమంగా లేదని పనితీరు మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఔషధ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఫార్మసిస్ట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రమశిక్షణా చర్యలు గైకొనాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బిపి, షుగర్ పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నిస్తూ కలెక్టర్ స్వయంగా వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఔషధ , హెల్త్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య కేంద్రాధికారి డా. సునీత, ఇతర వైద్య సిబ్బంది ఆసుపత్రిలో ఉన్నారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆకస్మిక తనిఖీ



**నంద్యాల-సూర్య వాస్తవం:** పాణ్యం మండలం మద్దూరు గ్రామంలోని మండల పరషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని గ్రామంలో ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు, టీచర్లను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మైదానం, తరగతి గదులు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మనబడి మన భవిష్యత్తు కింద చేపట్టిన పాఠశాల భవన నిర్మాణాల పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, పాఠ్య పుస్తకాలు, మరుగుదొడ్ల నిర్వహణ, త్రాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.

## రసాయన ఎరువులతో పంటలు విషతుల్యం



**ఆళ్లగడ్డ-సూర్యవాస్తవం:** పంటలసూక్ష్మ పోషకాల ఆవశ్యకతపై షణ్ముఖ ఆగ్రో టెక్ సంస్థ రీజినల్ మేనేజర్ వై శేఖర్ బాబు రైతన్నలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండల పరిధిలోని తునికిపాడు గ్రామంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పంటల సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై అలాగే సేంద్రియ ఎరువుల ఉపయోగాలపై మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బోడ. నవీన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ దర్శి .త్రినాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ యర్రని వేణుగోపాల్ రెడ్డిలు రైతు సోదరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రీజినల్ మేనేజర్ శేఖర్ బాబు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ గత 14 సంవత్సరాలుగారైతులకు నాణ్యమైనఉత్పత్తులను అందిస్తూఅధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని కంపెనీ రీజినల్ మేనేజర్ శేఖర్ బాబు తెలిపారు. సంస్థ ఉత్పత్తులైనవామ్ గోల్డ్ డి, న్యూట్రిన్ స్టార్, ఎస్టర్ ,కంట్రోల్ ప్లస్ ,కావచం సూక్ష్మ పోషకాలైన తారాజింక్,శక్తి బోరాన్, భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన జీవనమిత్ర, కీర్తి అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన జీత్ మరియు ఏకలవ్యవాడిఅధికదిగుబడులుసాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. పంట పై వచ్చే చీడపీడల నివారణ గూర్చి రైతులకువివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

**- 8 మోటార్ సైకిళ్లు స్వాధీనం**



**ఆళ్లగడ్డ-సూర్యవాస్తవం:** జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పలు బైక్ దొంగతనాల కేసులలో జరుగుతున్న దర్యాప్తులో భాగంగా ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ పట్టణ సీఐ చిరంజీవి, ఆధ్వర్యంలో నిఘా ఉంచినట్లు డిఎస్పి రవికుమార్ బుధవారం తెలిపారు. అందులో భాగంగా ఆళ్లగడ్డ మరియు పలు ప్రాంతాలలో జరిగిన వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మీ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 7,70,000 విలువచేసే 8 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డి.ఎస్పీ రవికుమార్ తెలిపారు. ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ పలు మోటార్ సైకిల్ల చోరీ కేసులలో లక్ష్మీ కుమార్ నిందితుడు అన్నారు. ముద్దాయిని కోర్టుల హాజరపరిచి రిమాండ్కు పంపుతున్నట్లు డి.ఎస్.పి రవికుమార్ తెలిపారు. ఈ కేసులో చక్కని ప్రతిభ చూపి నిందితులను పట్టుకునేందుకు కృషిచేసిన పట్టణ ఎస్ఐ నగిన , హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ , కానిస్టేబుల్స్ సుబ్బరాజు, మహమ్మద్ రఫీ , కాసిం పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ప్రజలు తమ మోటార్ సైకిల్ లను పార్కింగ్ చేసినప్పుడు జాగ్రత్తలు వహించాలని, డైనమిక్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ సూచించారు. ఈ సమావేశంలో టౌన్ సిఐ చిరంజీవి, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా , సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ల పై ప్రభుత్వ జాప్యం గమనార్హం



**పలాస - సూర్య వాస్తవం:** బుధవారం స్థానిక పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి మరియు టిడ్కో ఇండ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చాయి. ముఖ్యంగా అర్బన్ లే అవుట్ లలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు, ఇసుక వంటి సమస్యల పై దరఖాస్తు చేసుకొని యున్నారు. మొత్తం 18 దరఖాస్తులు రాగా, చాలా సమస్యలను వివిధ శాఖాధికారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు మాట్లాడి పరిష్కరించారు. టిడ్కో ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావలసి ఉందని అందువలన టిడ్కో ఇండ్ల కొరకై సొమ్మును డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్ తెలియ జేశారు. అయితే ఈ టిడ్కో ఇళ్ల కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పుకు వడ్డీ మరింత ఎక్కువైందని, సాధారణ జీవితం గడిపే మాలాంటి వాళ్లకు ఈ అప్పు భారం తీవ్రమైన కష్టాన్ని తెచ్చి పెడుతుందని ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారని లబ్ధిదారులు తమ ఆక్రందన వ్యక్తం చేశారు. అర్బన్ హౌసింగ్ కి సంబంధించి లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )